ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 13, ఏప్రిల్ 2023 16 పేజీలు




16లో...

ఖమ్మం రాజకీయాల్లోనూ సంచలనాలు నమోదు కాబోతున్నాయ్...!

- మా అజెండా టీఆర్ఎస్ అభ్యర్థులని ఓడించడమే
- పదికి పది సీట్లు పొంగులేటి టీమే గెలుస్తుంది
- విలేకరుల సమావేశంలో పొంగులేటి వర్గీయులు మువ్వా విజయబాబు, మద్దినేని బేబీ స్వర్ణకుమారి

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 35

సహార్
ఉ॥ 04 : 35



# సమ్మేళనంలో.. చావు డప్పు







## బడుగులను బలితీసుకున్న బాణాసంచా

**కారేపల్లి, ప్రభాతవార్త**

పెద్దోళ్ల ఆర్భాటానికి పేదిళ్లలో పీనుగలెళ్లాయి. నాయకుల మెప్పుకోసం అనుచరుల అత్యుత్సాహం నలుగురు అభాగ్యులను పొట్టనబెట్టుకుంది. ఎగిసిన మంటలు.. భారీ పేలుళ్లు.. తెగిపడ్డ కాళ్లు, చేతులు.. చెల్లా చెదురుగా మాంసపు ముద్దలు వెరసి చీమలపాడు చిగురుటాకులా వణికిపోయింది. అసలు ఏం జరుగుతుందో తెలిసేలోపే బడుగుల బతుకులు బుగ్గి పోయాయి. గ్యాస్ పేలుడు విస్ఫోటనానికి భీతావహ పరిస్థితులు నెలకొనగా తేరుకునేలోపే రక్తపు మడుగుల నడుమ తెగిపడ్డ అవయవాలలో ఏడుగురు క్షతగాత్రులయ్యారు. ఘటనా స్థలంలో ఒకరు.. ఖమ్మం ఆస్పత్రిలో మరొకరు.. హైదరాబాద్ తరలిస్తుండగా మరో ఇద్దరు మృతి-చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. మరో ఇద్దరు చావు బతుకుల నడుమ కొట్టుమిట్టాడుతున్నారు. బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో జరిగిన ఈ ఘటనపై ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

2లో..

- గ్యాస్ పేలుడుకు నలుగురు బలి
- మరో ముగ్గురికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రుల్లో పోలీసులు, విలేకరులు
- పేలుడు ఘటనపై సీఎం దిగ్భ్రాంతి
- మృతులకు రూ 10లక్షలు, క్షతగాత్రులకు రూ. 2లక్షలు
- మృతదేహాలతో రాజకీయపక్షాల ఆందోళన







# అంతా.. గోప్యమే..


2లో...

**చర్ల ప్రభాతవార్త:**
దుమ్ముగూడెం మండలంలోని ప్రభుత్వం చేపట్టిన సీతమ్మ సాగర్ ప్రాజెక్టులో భాగంగా రెండవ విడత కరకట్టల నిర్మాణం పేరుతో చేపట్టిన భూ సేకరణ పనులను అడుగడుగునా అడ్డంకులు ఎదురవుతున్నాయి. తొలి విడత జరిగిన సర్వే ప్రకారం రైతులు కొంత భూములను నష్టపోయారు. నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం ఎకరం భూమికి రూ.8లక్షలు నష్టపరిహారం చెల్లించింది. అప్పట్లోనే ప్రభుత్వం ఇచ్చిన నష్ట పరిహారంపై రైతులు

- -సీతమ్మ సాగర్ రెండవ విడత భూసేకరణ బహిర్గతం చెయ్యాలి
- -గ్రామసభలు నిర్వహించి సర్వే చేపట్టాలి
- -ఎకరానికి రూ.30లక్షల నష్టపరిహారం ఇవ్వాలి
- -పనులను అడ్డుకున్న రైతులు


16లో...

## విద్యార్థుల కోసం సమ్మర్ క్రీడా కోచింగ్ కార్యక్రమాలు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్

# సమ్మేళనంలో చావు డప్పు



(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మం జిల్లా సింగరేణి మండలం చీమలపాడులో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాల్లో భాగంగా బుధవారం ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాములు నాయక్‌లు ఆ గ్రామానికి చేరుకోగా బాణాసంచాతో పార్టీ శ్రేణులు స్వాగతం పలుకుతుండగా ఈ ఘటన జరిగింది. బాణాసంచా మంటలు పక్కనే ఉన్న పూరిగుడిసెకు అంటుకోవడంతో ఆ ఇంటిలో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలిన ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా ఆరుగురికి గాయాలయ్యాయి. చీమలపాడుకు చెందిన మంగు, స్టేషన్ చీమలపాడుకు చెందిన రమేష్, ధర్మసతు లక్ష్మణ్, సందీప్‌లు మృతి చెందారు. మంగు, రమేష్‌లు ఖమ్మం ఆస్పత్రిలో మృతిచెందగా, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తున్న సమయంలో మార్గమధ్యంలో లక్ష్మణ్, సందీప్‌లు ప్రాణాలు విడిచారు. క్షతగాత్రులు ఖమ్మంలోని ప్రభుత్వ, ప్రవేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనలో గాయపడిన వారిలో తేజావత్ భాస్కర్, అంగోత్ కుమార్‌లు ఉన్నారు. గ్యాస్ సిలిండర్ పేలుడు ధాటికి ఇద్దరి కాళ్లు తెగిపోగా మాంసం ముద్దలు చెట్లపై కూడా పడడం ప్రమాద తీవ్రతను తెలియజేస్తుంది. ఊహించని రీతిలో ఒక్కసారిగా సిలిండర్ పేలడంతో భారీ మంటలతో పాటు పొగ కమ్ముకోవడం, క్షతగాత్రుల అరుపులు వెరసి గ్రామంలో ఒక్కసారిగా భీతావాహ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ హఠాత్ ఘటన నుండి తేరుకున్న గ్రామస్తులు అనంతరం మంటలార్పే ప్రయత్నం చేయడంతో పాటు క్షతగాత్రులను బీఆర్ఎస్ నేతల వాహనాల ద్వారా ఖమ్మంకు తరలించారు. సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, పోలీసు కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ ఖమ్మంలోని సంకల్ప, ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి క్షతగాత్రులను పరామర్శించారు. ఈ ఘటనలో 8మంది తీవ్రంగా గాయపడ్డారని ఇరువురు వైద్య చికిత్స పొందుతూ మృతి చెందారని చెప్పారు. ఈ ఘటనలో ఎ ఆర్ హెడ్‌కానిస్టేబుల్ నవీన్‌కు గాయాలు కాగా, సిపి పరామర్శించారు. మృతి చెందిన ఇరువురుకి పోస్టు మార్టం నిర వ్రహించి చీమలపాడుకు తరలించారు. కాగా మృతుల కుంటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం, సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో మృతదేహాల తరలింపును అడ్డుకున్నారు. రెక్కాడితేగాని డొక్కాడని మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుంటుంబాలను ఆదుకోవడంతోపాటు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మృతులు, క్షతగాత్రుల కుటుంబాలకు ఎక్‌గ్రేషియా ప్రకటించారు. చీమలపాడు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు రూ.









10లక్షలు, క్షతగాత్రులకు రూ. 2లక్షలు ఎక్స్‌గ్రేషియాను అందజేయనున్నట్లు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రకటించారు. చీమలపాడు ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ తన వంతుగా మృతుల కుటుంబాలకు రూ. 2లక్షలు, గాయపడిన కుటుంబాలకు రూ లక్ష వంతున ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు.

## చీమలపాడు ఘటనలో మృతి చెందిన వారికి ఎక్స్‌గ్రేషియా : మంత్రి పువ్వాడ

ఖమ్మం, ప్రభాతవార్త



మృతులీకు రూ. 10 లక్షలు, క్షతగాత్రులకు రూ. 2 లక్షలు, పూర్తిగా ఉచిత వైద్యం అందిస్తామని మంత్రి హామీఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం చీమలపాడు అగ్నిప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. 10 లక్షలు, క్షతగాత్రుల కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియాను రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రకటించారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరిలని కోరుకున్నారు. క్షతగాత్రులకు పూర్తిస్థాయిలో అన్ని విధాలుగా వైద్య చికిత్సలు అందిస్తామని ప్రకటించారు.

## బాధిత కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

-సంఘటనకు ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలి

-చీమలపాడు ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ ఎంపీ పొంగులేటి

ఖమ్మం, ప్రభాతవార్త



కారేపల్లి మండలం చీమలపాడులో జరిగిన బాణాసంచా పేలుడు ఘటన పట్ల ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఒక్కొ బాధిత కుటుంబానికి రూ. 50 లక్షల చొపువన ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఘటనకు ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలన్నారు. అన్ని రకాలుగా బాధిత కుటుంబాలను ఆదుకోవాలన్నారు.

# అంతా.. గోప్యమే..

(మొదటి పేజీ తరువాయి..)

పెదవి విరిచారు. తొలి విడత సర్వేలో ఎకరం రెండెకరాల భూమి కోల్పోతుండటంతో పెద్దగా పట్టించుకోలేదు. రెండవ విడత కరకట్టల నిర్మాణం పేరుతో సర్వే అన్ని గ్రామాల్లోకి అధికారులు వచ్చి రైతుల నుండి ఎటువంటి హామీ తీసుకోకుండా అంతా గుట్టుగా పనులు చేపడుతుండటంతో అక్కడక్కడ సర్వే అధికారులను అడ్డుకుంటున్నారు.

-సర్వేను బహిర్గతం చెయ్యాలి

సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ కింద రెండవ విడత చేపట్టిన భూ సేకరణ పనులకు అడుగడుగునా అడ్డంకులు ఎదురవుతున్నాయి. రెండవ విడత సర్వేలో భూనష్టంగా జరుగుతుందని ప్రాజెక్టు డిజైన్ మ్యాప్‌ను బహిర్గతం చెయ్యాలని రైతులు పట్టుబడుతున్నారు. గత సర్వేలో బాగంగా కొంత భూమిని నష్టపోయామని, మళ్ళీ సర్వే అంటే ఉన్న భూమిని లాక్కుంటే తామెల బ్రతకాలి అని ఆవేదన చెందుతున్నారు. సుబ్బంపేట, కుదునూరు, తేగడలో సర్వే అధికారులను రైతులు అడ్డగించారు. దీంతో అధికారులకు, రైతులకు స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది.

-గ్రామసభలు నిర్వహించాలి

సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్‌లో భాగంగా వాగులపై చేపట్టిన కరకట్టల నిర్మాణంలో వందల ఎకరాల భూములను నష్టపోయే ప్రమాదం ఉందని ఆ భూములను రైతుల నుండి బలవంతంగా లాక్కునే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని, ఇటువంటి ప్రయత్నాలను అడ్డగిస్తామని కుదునూరు తేగడ రైతులు అంటున్నారు. కరకట్టల నిర్మాణం ఎంత భూమి కొల్పోనుంది రైతులకు తెలియజేయాలని, భూమి కోల్పోయిన రైతాంగానికి ఎకరానికి 30లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు. ప్రాజెక్ట్ మ్యాప్‌ను బహిర్గతం చేసి గ్రామ సభలు నిర్వహించి ప్రస్తుతం బహిరంగ మార్కెట్ ఉన్న భూమి విలువ ఆదారంగా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాగా కరకట్టల నిర్మాణంతో కుదునూరు, తేగడలో సుమారు 150 ఎకరాల భూమిని కోల్పోనున్నట్లు తెలిసింది. తేగడలో తాలపేరు పరివాహక ప్రాంతంలో ఇళ్లు కూడా కొల్పోనున్నట్లు సమాచారం.

# అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం

అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం

-అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ రేగా

పినపాక ప్రభాతవార్త:

భారతర్నత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఉప్పాక గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్యఅతిధిగా హాజరై బుధవారం ఆవిష్కరించారు. అనంతరం విఫ్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారు అని అన్నారు. రాష్ట్రంలోని వెనుకబడిన దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై కృషి చేస్తున్నారరని ఆయన అన్నారు. అంబేద్కర్ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో దేశంలోనే అతిపెద్ద 125 అడుగుల ఎత్తు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి ఏప్రిల్ 14న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలోనూ లేవని, ముఖ్యంగా దళిత జాతి అభివృద్ధి కోసం దళిత బంధు ప్రవేశ పెట్టి రాష్ట్రంలోని ప్రతి దళిత కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న



సంక్షేమ అభివృద్ధి పథకాలు దేశంలో మరెక్కడా లేవని ఆయన అన్నారు. కుల మతాల కతీతంగా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, జడ్పిటిసి దాట్లో సుభద్ర దేవి వాసుబాబు, స్థానిక సర్పంచ్ సుజాత, ఉపసర్పంచ్ గుంటుపల్లి రామారావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిది కొల్లేటి భవానిశంకర్, ఆత్మ కమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, పార్టీ సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు, బుల్లిబాబు, బెడద సురేందర్, సొసైటీ డైరెక్టర్ కొండేరు రాము, గద్దల వెంకటేశ్వర్లు, ప్రభు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**చంద్రుగొండ, ఏప్రిల్ 12 – ప్రభాతవార్త:**

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను చంద్రుగొండ ఎస్సై విజయలక్ష్మీ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. మండలంలోని సీతాయిగూడెం క్రాస్‌రోడ్ వద్ద బుధవారం రామవరం నుంచి కాకినాడకు వాహనంలో 33 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని స్థానిక ఎస్సై తమ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు తరలించి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# విద్యుత్‌షాక్‌కు గురై యువకుని దుర్మరణం

**- న్యాయం కోరుతూ కుటుంబసభ్యుల ఆందోళన**

**-సిఐ,ఎస్ఐల హామీతో సమస్యపరిష్కారం**

**మధిర,ఏప్రిల్12ప్రభాతవార్త**

పట్టణంలోని ఓ చెప్పుల దుకాణంలో పనిచేస్తున్న యువకుడు విద్యుత్‌ద్ఘాతానికి గురై మృతిచెందిన సంఘటన బుధవారం జరిగింది. దుకాణయజమాని, స్థానికులు తెలిపిన సమాచారంతో పాటు పట్టణ ఎస్ఐ సోమసతీష కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని ప్రధాన మార్కెట్ వీధిలో గల సిరిమెడికల్స్–ఫుట్‌వేర్ దుకాణంలో మున్సిపాలిటీ పరిధిలోని అంబారుపేట గ్రామానికి చెందిన కంభంసునీల్(23) అనే యువకుడు పనిచేస్తున్నాడు. రోజువారి లాగే బుధవారం దుకాణానికి వచ్చిన ఇతను దుకాణానికి చెందిన పబ్లిసిటిబోర్డ్‌ను శుభ్రం చేసేందుకు గాను ఇనుపమెట్ల మార్గం నుండి పైఅంతస్తుకు వెళ్ళాడు. బోర్డ్‌ను శుభ్రంచేసేందుకు ఉపక్రమించే క్రమంలో బోర్డుకు అతిసమీపంలో ఉన్న 11కెవి విద్యుత్ సరఫరా లైనుకు తగలడంతో విద్యుత్‌షాక్‌కు గురై పడిపోయి అపస్మారకస్థితికి చేరుకున్నారు. విషయాన్ని గమనించిన స్థానికులు యజమాని ఇతన్ని హుటాహుటీన ఆసుపత్రికి తరలించేందుకు గాను 108అంబులెన్స్‌కు సమాచారం అందించి ఆమేరకు చర్యలు చేపట్టారు. కాగా వైద్యం అందించేందుకు తరలిస్తున్న క్రమంలో ఇతను తుదిశ్వాసవిడిచినట్లు తెలిసింది. ఈవిషయం ఎవరూ ప్రేరేపితం కాకున్నా క్షణాల్లో విద్యుత్‌షాక్‌తో యువకుడు మృత్యువాత పడడం అందరిని కలచివేసింది. విషయాన్ని తెలుసుకున్న మృతుని తల్లితండ్రులు ప్రమీల,ప్రభాకర్ కుటుంబసభ్యులు సంఘటనాస్థలానికి చేరుకుని కన్నీటిపర్యంతంగా రోదిస్తున్న తీరు అక్కడివారిని కంటతడిపెట్టించింది.

న్యాయం చేయాలని ఆందోళన : విద్యుత్‌షాక్‌కు గురై యువకుడు మరణించడంతో అతని కుటుంబంలో విషాధఛాయలు నెలకొన్నాయి. హఠాత్పరిణామంతో జరిగిన ఈనష్టం ఆకుటుంబానికి పూడ్చలేనిది. అయితే మృతునిది నిరుపేదకుటుంబం కావడం, ఇతనే ఆకుటుంబానికిఇక ఆధారంగా ఉండడంతో తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ కుటుంబసభ్యులు మృతదేహాన్ని దుకాణం ముందుంచి ఆందోళన చేపట్టారు. ఓదశలో ఆవేదనతో ఘర్షణ పరిస్థితులు నెలకొన్నాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న పట్టణ ఎస్ఐ సోమసతీష్ కుమార్, సిబ్బంది సముదాయిం చేందుకు యత్నించారు. ఆయనతో పాటు సంఘటనాస్థలానికి చేరుకున్న సిఐ వడ్డేపల్లిమురళి బాదితకుటుంబం, దుకాణయజమానితో చర్చించి మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం అందించేందుకు ఒప్పించడంతో 6గం.లపాటు కొనసాగిన ఆందోళనను విరమించారు. ఈ సంఘటనపై మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు. మృతదేహానికి శవపంచనామా నిమిత్తం మధిర సిహెచ్‌సికి తరలించి అనంతరం కుటుంబసభ్యులకు అందచేసారు.





# కోమిరెడ్డి సేవలు చిరస్మరణీయం

**జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి**

**జగిత్యాల,ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా,ఎమ్మెల్యేగా కోమిరెడ్డి రాములు మెట్‌పల్లి ప్రాంతానికి, కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయ లక్ష్మిదేవేంధర్‌రెడ్డి కొనియాడారు. మెట్‌పల్లి పట్టణంలోని కొమిరెడ్డి రాములు నివాసంలో ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి కోమిరెడ్డి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. దశబ్దాల రాజకీయ చరిత్ర కలిగిన సీనియర్ నేత కోమిరెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. వారి కుటుంబ సభ్యులను ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఆమె వెంట మాజీ కౌన్సిలర్లు తాటిపర్తి దేవేంధర్‌రెడ్డి, పుప్పాల అశోక్,మెట్‌పల్లి ప్రాంత కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు, ఇటీవల కాలంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి, జగిత్యాల మాజీ కౌన్సిలర్ పుప్పాల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి, మాజీ సిరిపూర్ సర్పంచ్ బాపు రెడ్డి, రాజేశ్వం రెడ్డి, శ్రీధర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు విజయ్ తదితరులున్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల అర్బన్ మండల మోతె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పిట్ట గంగాధర్ నానమ్మ, ఆర్ఎంపి మల్లేషం అమ్మమ్మ పిట్ట లచ్చమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట గ్రామ మండల నాయకులు,తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని మంగువాయిబాడువా గ్రామానికి చెందిన పర్షిక జంపన్న (20) అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. ఈ నెల 7వ తేదీన సీతారాంపురం, నర్సాపురం గ్రామాల మధ్య ద్విచక్రవాహనంపై వెళ్తున్న జంపన్నను ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టింది. దీంతో జంపన్నకు తీవ్ర గాయాలు అయ్యాయి. కాలు విరిగింది. క్షతగాత్రుడిని భద్రాచలంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సలు అందిస్తుండగా అతని పరిస్థితి విషమించడంతో వైద్యుడి సలహా మేరకు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందాడు. మంగువాయిబాడువా గ్రామానికి చెందిన మృతుడు జంపన్న అందరితో కలిసి మెలిసి ఉండి ఇలా రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. ఈ సంఘటనపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యక్తిపై దాడి చేసిన వారిపై కేసు నమోదు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తాళ్ల గొమ్మూరుకు చెందిన నాయకుడిపై మంగళవారం రాత్రి నలుగురు వ్యక్తులు దాడి చేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు చల్లకోటి పూర్ అనే వ్యక్తి అక్రమ ఇసుక రావాణాపై సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నాడని కోపంతో దాడి చేశారు. ఈ దాడిలో అతను తీవ్రంగా గాయాలు అవ్వడంతో భద్రాచలం ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. బాధితుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దాడి చేసిన నలుగురు వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకుడు మృతి

**మధిరటౌన్,ఏప్రిల్12ప్రభాతవార్త**



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితికి చెందిన సీనియర్ నాయకుడు మండల పరిధిలోని సిరిపురం గ్రామానికి చెందిన కత్తిప్రకాశం(70) బుధవారం స్వగృహంలో మృతిచెందారు. ఈయన ఎమ్మార్పిఎస్ ఉద్యమతొలినాటి నుండి మధిర డివిజన్‌లో పనిచేసాడు. ఈయన మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మార్పిఎస్ నాయకులు పార్ధీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## ఉండేడా గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఏకగ్రీవం

**ఎండపల్లి,ప్రభాతవార్త :**

రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు ఎండపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో ఉండేడా గ్రామ బిఆర్ఎస్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామ సీనియర్ నాయకులు కార్యకర్తలు అందరి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా గంధం తిరుపతి,ప్రధాన కార్యదర్శిగా చొప్పదండి లక్ష్మణ్,ఉపాధ్యాక్షులు చిలుక అశోక్,సంయుక్త కార్యదర్శి మేన అంజయ్య,కోశాధికారి ఆవుల తిరుపతి,కార్యవర్గ సభ్యులుగా తుడిచెర్ల సతీష్,ఆడెపు రాజేశం,చిలువేరు లక్ష్మినారాయణ,హారం లచ్చయ్య,కటుకూరి చుక్కయ్య వీరితో గ్రామ శాఖ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామ శాఖ కమిటీని ఉద్దేశించి మండల అధ్యక్షులు సింహాచలం జగన్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరినీ కలుపుకొని గ్రామంలో బిఆర్ఎస్ పార్టీలో బలోపేతం చేయవలసిందిగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు సుధాగాని శ్రీనివాస్,మాన్య రాయమల్లు,గంథం రవి,పోతు ప్రభాకర్,గంథం కిరణ్,చిలుక రాకేష్,గంధం ఆనందం,పోతు కాంతయ్య,పోతు తిరుపతి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర వహించాలి

**- షీటీమ్ ఎస్ఐ విద్యాసాగర్**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

మహిళలు, చిన్నారులపై నేరాలు అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని జాగ్రత్తతో మెలగం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ సబ్ ఇన్స్పెక్టర్ కంచి విద్యాసాగర్ అన్నారు. బుధవారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని సిటీ మహిళా డిగ్రీ కాలేజిలో 250 మంది విద్యార్థులకు సైబర్ నేరాలు మహిళలపై అత్యాఆరాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు9. విద్యార్థులు



ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజి సెక్రటరీ పులి శ్రీనివాస్, డైరెక్టర్ రాజేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజేందర్‌లు పాల్గొని మాట్లాడారు. నేటి కాలంలో అమ్మాయిలు చాలా జాగ్రత్తగా ఉండాలని ప్రయాణాలు చేసేటప్పుటు అపరచిత వ్యక్తులతో ఎలాంటి విషయాలను, ఫోను నెంబర్లను, ఫోటోలను షేర్ చేసుకోవద్దని, సోషల్ మీడియాలో పరిచయమైన వారితో ఎలాంటి వ్యక్తిగత విషయాలను షేర్ చేసుకోవద్దని, ప్రేమ పేరుతో వాళ్ల చెప్పే మాటలను నమ్మి తల్లిదండ్రులకు తెలియకుండా తెలియని ప్రదేశాలకు వెళ్లకూడదని అన్నారు. ఎస్ఐ మల్లేషం, షీటీమ్ హెడ్ కానిస్టేబుల్, బిచ్చానయాక్, కానిస్టేబుల్ వంశీకృష్ణ, భరోసా టీమ్ రజిత, సాగరిక, కాలేజి లెక్చర్స్, నరేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్‌లో సభ్యత్వం ఉన్న సభ్యుల యొక్క సమగ్ర సమాచారాన్ని సేకరించాలి

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో సభ్యత్వం ఉన్న సభ్యుల యొక్క సమగ్ర సమాచారాన్ని సేకరించాలని ప్రెస్ క్లబ్ కమిటీ నిర్ణయించింది. ప్రెస్ క్లబ్ సభ్యుల సమగ్ర సమాచారం సేకరించడానికి రూపొందించిన సమాచార పత్రాలను ప్రెస్ క్లబ్ కమిటీ ఆవిష్కరించింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో సభ్యత్వం కలిగిన సభ్యుల యొక్క పూర్తి సమాచారాన్ని సేకరించాలని ప్రెస్ క్లబ్ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించిందని తెలిపారు. సభ్యులకు పారదర్శకంగా సంక్షేమం, అభివృద్ధి ఫలాలను అందజేయాలనే సదుద్దేశంతోనే సభ్యుల యొక్క వ్యక్తిగత, కుటుంబ, ఉద్యోగ వివరాలన్నింటినీ సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 20 వరకు సభ్యుల తమ సమాచారాన్ని ప్రెస్ క్లబ్‌లో అందజేయాలని ఆయన సూచించారు. ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు సమాచార పత్రాలను సభ్యుల నుంచి స్వీకరిస్తామనీ



తెలిపారు. సమాచార పత్రాలు ప్రెస్ క్లబ్‌లో అందుబాటులో ఉంటాయనీ ప్రతి ఒక్కరూ సమాచారాన్ని అందజేవాలని ఆయన తెలిపారు. సమాచార పత్రానికి సభ్యుడి ఫోటో, కుటుంబ సభ్యుల ఫోటోలు, ఆధార్ కార్డుల జిరాక్స్ ప్రతులు, ప్రెస్ క్లబ్ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డు, పని చేస్తున్న సంస్థ జారీ చేసిన గుర్తింపు కార్డు జిరాక్స్, అక్రిడేషన్ కార్డుల జిరాక్స్ ప్రతులను జత చేయాలని తెలిపారు. సమాచారం అందించని సభ్యులకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించడం జరగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగే శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్ రావు, అల్లం రాజేష్ వర్మ, సంయుక్త కార్యదర్శులు సంపెట సధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సధాకర్, బూర్ల నరేందర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు, వీరగోని హరీష్, జనగాని ఆంజనేయులు, యండీ నయీం పాష, గుండబోయిన దిలీప్ కుమార్, కందుకూరి సంజీవ్, నన్నపనేని భరత్ కుమార్, మంచాల రాజు, బాలవారి విజయ్ రాజ్ పాల్గొన్నారు.

## కేయూ దూరవిద్య పీజీ పరీక్షలలో 26మంది డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :

కేయూ పరిధిలో జరుగుతున్న దూరవిద్య పీజీ మొదటి సంవత్సరం పరీక్షలలో 26మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తంగా తెలిపారు.

## మహనీయుల జయంతి ఉత్సవ సభ

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



మహాత్మా జ్యోతిబాపూలే, డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని డీఎంఎస్ఎ, డీబీఎస్ఎ, టీబీవీఎస్ విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో బొట్లతేజ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొ.బన్న ఐలయ్య మాట్లాడుతూ దేశం కులవివక్షతో నిర్మాణమైనదేశం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలను చదువుకు సమానత్వానికి కనీసం మనిషిగా బ్రతికే హక్కులను దూరం చేసిన ఈ వ్యవస్థను చదువు ద్వారా సంస్కరించిన మహనీయులు మహాత్మా పూలే అంబేద్కర్ అని ఈ సమాజం కోసం వారి జీవితాలను త్యాగం చేసిన వ్యక్తులను కొనియాడారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.జి.హనుమంతు, తెలంగాణప్రజావేదిక కన్వీనర్ తిరుణహరి శేషు, బహుజన విద్యార్థిసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చిర్రరాజు, డీబీఎస్ఏ జిల్లా అధ్యక్షుడు సురేందర్ మాట్లాడుతూ ఈ సమాజం కోసం వారి జీవితాలను త్యాగం చేసిన మహనీయుల ఆలోచనలను ముందుకు తీసుకపోవడమే విద్యార్థి సంఘాల బాధ్యత అని తెలిపారు. రజనీకాంత్, ఠాగూర్ కొబ్లర్, వెంకటేష్, క్రాంతి, అభినయ్, తపస్వి, తులసి, మహేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం మనువాదాన్ని మట్టుపెడుదాం అనే నినాదంతో సీఐటీయు సామాజిక న్యాయ వారోత్సవాలను నిర్వహిస్తుందని సీఐటీయు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ తెలిపారు. సామాజిక న్యాయవారోత్సవాలలో భాగంగా బుధవారం కేయూలో సామాజిక ఉద్యమ నిధిని సేకరించారు. ఈసందర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ దళితులు గిరిజనులు మహిళలు మైనార్టీలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలు కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాడే ప్రజాసంఘాలకు అండగా కార్మిక వర్గం నిలుస్తుందని అందుకోసం సంఘీభావ నిధిని సేకరిస్తున్నామని కులవివక్షతకు వ్యతిరేకంగా రాబోవుకాలంలో సీఐటీయు పెద్దఎత్తున పోరాటాలు చేస్తుందని తెలిపారు. సామాజికన్యాయం రాజ్యాంగ పరిరక్షణకోసం ఈనెల 13న పదికిలోమీటర్ల పాదయాత్రను సీఐటీయు చేపడుతుందని దానిని జయప్రదం చేయాలని రాగుల రమేష్ కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టెక్నికల్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వై.రవికుమార్, క్లాస్ ఫోర్త్ యూనియన్ జనరల్ సెక్రటరీ ఆల్ యూనివర్శిటీస్ సీఐటీయు రాష్ట్ర అధ్యక్షులు మెట్టురవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కచ్చుకాయల చిరంజీవి, యూనివర్సిటీ సీఐటీయు అధ్యక్షులు రాంచందర్ ప్రధాన కార్యదర్శి దేశిని రవికుమార్ నాయకులు రాజేందర్, మదు, సందీప్, నయీమ్, తోట ప్రభాకర్ పాల్గొన్నారు.







## మహాత్మ జ్యోతిరావుపూలే పురస్కార గ్రహీతలకు సన్మానం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకల్లో ఉత్సవ కమిటి రాష్ట్ర వైస్ చైర్మన్, ఖమ్మం నగరానికి చెందిన ఎంబీసీ మైనార్టీ నాయకురాలు, ప్రముఖ సామాజిక సేవకురాలు షేక్ షకీనా, మైనార్టీ దూదేకుల సమస్యలపై పోరాటం చేస్తున్నందుకు రాష్ట్ర పూలే పురస్కారాలు అందుకున్నారు. ఇరువురిని మైనార్టీ, దూదేకుల వివిధ ప్రజా సంఘాల నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ..తమను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం కేసీఆర్‌కు, మంత్రులు గంగుల కమాలకర్, మహ్మద్ ఆలీ, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్‌చైర్మన్ వినోద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శుల సేవలు ప్రశంసనీయం

ఖమ్మం రూరల్ ప్రభాతవార్త :



పంచాయతీ కార్యదర్శుల సేవలు ప్రశంసనీయమని రూరల్ ప్రజాప్రతినిధులు అన్నారు. మండలంలో విధులు నిర్వర్తిస్తున్న జూనియర్ పంచాయతీల ప్రొబెషినరీ కాలం ముగిసిన సందర్భంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజాప్రతినిధులు పాల్గొని పంచాయతీ కార్యదర్శుల సేవలు కొనియాడారు. అనంతరం పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు మొరం శ్రీనివాస్‌మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రకటించిన విధంగా పంచాయతీ కార్యదర్శుల ప్రొబెషినరీ కాలం ముగిసిన తరువాత రెగ్యులర్ చేసే విధంగా తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్, ఎంపీవో శ్రీనివాస్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## టీపీఎస్ఎఫ్ మండల కమిటీ ఎన్నిక

స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :

స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ మండల కమిటీ ఎన్నిక జరిగింది. బుధవారం జరిగిన ఈకార్యక్రమంలో అధ్యక్షునిగా లకావత్ సంతోష్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా జిల్లెల శేఖర్, ఉపాధ్యక్షునిగా ఇల్లందుల సురేందర్‌బాబు, కోశాధికారిగా రొయ్యల నరేష్, జాయింట్‌సెక్రటరీగా జి.జే సుమణి, కన్వీనర్‌గా సిహెచ్.వేణుగోపాల్, ఈసీ మెంబర్‌గా శారద, అవినాష్, భవాని, అనురాధ, ఇర్ఫాన్, అశోక్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా అధ్యక్షుడు సంతోష్‌నాయక్ మాట్లాడుతూ జేపీఎస్‌ల రెగ్యులరైజేషన్‌కోసం కృషిచేస్తానని తెలిపారు. ఈనెల 28లోపు రెగ్యులర్ ప్రకటన రాకపోతే సమ్మెకు దిగుతామని తెలియచేశారు. అందుకు సీనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. అనంతరం జిల్లా స్టాండింగ్‌కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందచేశారు. ఎంపీవో సుధీర్‌కుమార్, పాల్గొన్నారు.

# నిషేధిత మావోయిస్టులకు సహకరించవద్దు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జే.సురేందర్ రెడ్డి**

**-యువతకు క్రీడా సామాగ్రి, ప్రజలకు దోమ తెరల పంపిణీ**



*మహాముత్తారం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

నిషేధిత మావోయిస్టులకు ప్రజలు, గుత్తికోయ ప్రజలు సహకరించవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జే.సురేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మావోయిస్టుల ప్రభావిత ప్రాంతమైన మహముత్తారం(అడవి ముత్తారం) మండలంలోని సింగారంలో పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పి సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. వివిధ గ్రామాల నుంచి మద్దిమడుగు, దండేపల్లి గుత్తికోయ గుంపుల నుంచి 300మంది వైద్య శిబిరానికి హాజరయ్యారు. ఈసందర్భంగా ఎస్పి మాట్లాడుతూ..ప్రజల సమస్యలు, అవసరాల కోసం, భద్రత కోసం, పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. ప్రజలకు పోలీసుల సేవలు మరింత చేరువ చేసేందుకు వివిధ కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. గుత్తికోయలు, మారుమూల గ్రామాల ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజల, గుత్తికోయల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని నిపుణులైన డాక్టర్ల బృందాన్ని పిలిపించి, మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశామని, ఉచితంగా మందులతో పాటు మెరుగైన వైద్యం అవసరం అయిన వారిని పెద్ద ఆసుపత్రులకు పోలీస్ శాఖ తరపున తీసుకెళ్తామని అన్నారు. గుత్తికోయలు, ప్రజలు, మహిళలకు పోలీసులపై ఉన్న సదాభిప్రాయాన్ని అలాగే ప్రభుత్వం పట్ల ఉన్న నమ్మకాన్ని మరింత పెంపొందేలా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఎస్పి పేర్కొన్నారు. మారుమూల గ్రామాల్లో అభివృద్ధి చాలా దూరంగా బతుకుతున్న ప్రజలు, గుత్తికోయలను అభివృద్ధి మార్గం వైపు ప్రయాణించేలా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని, ముఖ్యంగా ప్రజలు, గుత్తికోయలు తమ పిల్లల చదువును నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. చదువు, క్రీడల్లో ప్రతిభ గల యువకులను ప్రోత్సహించడానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని, అలాగే గుత్తికోయల నీటి అవసరాలను తీర్చుతామని, అంతేగాకుండా వారి వివిధ సమస్యలపై ప్రభుత్వానికి నివేదిస్తామని అన్నారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు, గుత్తికోయ గుంపుల్లో, గ్రామాల్లో కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పి సురేందర్ రెడ్డి కోరారు. అనంతరం యువతకు, గుత్తికోయ ప్రజలకు క్రీడా సామాగ్రితో పాటు, దోమ తెరలను అందించారు. ఈకార్యక్రమంలో ఓఎస్డి అశోక్ కుమార్, కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్ఐలు సుధాకర్, నరేష్, శ్రీనివాస్, డాక్టర్లు సురేష్, రామకృష్ణ, శ్యామ్ ప్రసాద్, సందీప్, శ్రీనివాస్, రఫీ, సింగారం సర్పంచ్ మొక్క రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# చీమలపాడు అగ్నిప్రమాద ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**- ఏం వెలగబెట్టారని ఆత్మీయ సమ్మేళనాలు**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



*కొత్తగూడెం, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:*

అధికార బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ఆత్మీయ సమ్మేళనాలు ఏం సంకేతాలు ఇవ్వడానికో అర్థం కావడట్లేదని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం కారేపల్లి మండలంలోని చీమలపాడులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం పేరుతో నాయకులు, కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతికి, 8 మంది క్షతగాత్రుల కుటుంబాలకు అధికార బీఆర్ఎస్ పార్టీదే బాధ్యత అని అన్నారు. బాధిత కుటుంబాలకు ఎంపీ నామా నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్‌లు బాధ్యత వహించడమే కాకుండా బాధిత కుటుంబాల వారికి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అధికార బీఆర్ఎస్ సార్లు అధికారం చేజిక్కించుకున్నప్పటికీ ఎన్నికలకు ఇంకా సమయం ఉన్న ఇప్పటి నుంచే పరోక్ష ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టి పెద్ద మొత్తంలో డబ్బులను ఖర్చు చేస్తోందని ఆరోపించారు. అందులో భాగంగానే చీమలపాడు ఘటన చోటు చేసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీపావళి సందర్భంగా దుకాణదారులకు టపాకాయలు అమ్ముకోవడానికి లైసెన్సు ఇవ్వడానికి సవాలక్ష కండీషన్లు పెట్టే అధికారులు అధికార పార్టీ సభలు, సమావేశాలు, ర్యాలీలు, పాదయాత్రలకు ఏ విధంగా బాణసంచా కాల్చేందుకు అనుమతులు ఇస్తున్నారనేది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలిందన్నారు. వేసవికాలం మరి ముఖ్యంగా పూర్తి గ్రామీణ ప్రాంతమైన చీమలపాడు లాంటి ప్రాంతంలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడమే ఎక్కువైతే అలాంటి ప్రదేశాల్లో ఇష్టారాజ్యంగా బాణసంచా కాల్చి ఇద్దరు మృతికి, ఎనిమిది మంది క్షతగాత్రులు కావడానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, క్షతగాత్రుల కుటుంబాలకు రూ.50 లక్షలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, శనిగరపు నిరంజన్‌కుమార్, మాలోత్ వీరు నాయక్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ రికార్డులను పరిశీలించిన డిఎల్‌పిఓ సుధీర్ కుమార్

*మల్హర్‌రావు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*



మండలంలోని అడ్వాలపల్లి పంచాయతీ కార్యాలయంలోని రికార్డులను డిఎల్‌పిఓ సుధీర్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు. అనంతరం పల్లెప్రగతి ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామంలో నెలకొన్న పారిశుధ్య పనులను ప్రతి రోజూ సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలోని పలు వార్డులను సందర్శించి ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలను నేరుగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా పారిశుధ్య పనులు నిర్వహించాలని సూచించారు. వారివెంట పంచాయతీ కార్యదర్శి సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

## జేపిఎస్‌లను ఒకే విడుతలో క్రమబద్ధీకరించాలి

*కాటారం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియామకమై నాలుగు సంవత్సరాలు పూర్తియిన సందర్భంగా బుధవారం మండలంకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కేక్ కట్ చేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించినట్లుగా జేపిఎస్‌లను క్రమబద్దీకరిస్తూ జేపిఎస్, ఓపిఎస్ అనే తేడా లేకుండా కాలపరిమితితో సంబంధం లేకుండా అందరినీ ఒకే విడుతలో క్రమబద్దీకరిస్తూ వారి ప్రొబేషనరీ కాలాన్ని కూడా సర్వీసుగా పరిగణించాలని కోరుతూ ఎంపిపి పంతకాని సమ్మయ్య, యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, యంపిఓ ఆర్.ఉపేంద్రయ్యలకు ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు నివేదించాలని వినతిని అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలైనా పల్లెప్రగతి, హరితహారం , కంటి వెలుగు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మొదలగు కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న జేపిఎస్‌లను గుర్తించి రెగ్యూలరైజ్ చేయాలని కోరారు.




## పుల్లారెడ్డిలో 'హెటిరో' క్యాంపస్ ఎంపికలు విజయవంతం

**-46మంది ఎంపిక మరో40మందికి త్వరలో అవకాశం**

*మధిర,ఏప్రిల్12ప్రభాతవార్త*



హైదరాబాద్‌కు చెందిన హెటిరోడ్రగ్స్ అండ్‌ల్యాబ్స్ ఆధ్వర్యంలో బుధవారం మధిరలోని శీలంపుల్లారెడ్డి డిగ్రి,పిజి కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్ ప్రక్రియ విజయవంతమైంది. ఈఎంపికల ప్రక్రియకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి సుమారు 176మంది ఆసక్తికలిగిన పట్టభద్రులైన యువతీయువకులు హాజరయ్యారు. సంస్థనుండి వచ్చిన ప్రతినిధులు వచ్చిన అభ్యర్థుల అర్హతలు పరిశీలించి వారి ప్రతిభ,ప్రావీణ్యతలను మౌఖిక ప్రశ్నలతో పరీక్షించి 46మంది అభ్యర్ధులను ఎంపిక చేసినట్లు పుల్లారెడ్డి కళాశాల డైరెక్టర్ శీలంవెంకటరెడ్డి తెలిపారు. మరో 40మందికి త్వరలోనే నియామకపత్రాలను అందచేస్తామని ప్రతినిధులు తెలిపినట్లు ఆయన వెల్లడించారు. డిగ్రీ,పిజి,ఐటిఐ విద్యార్థులతో జరిగిన ఈ ఉద్యోగ నియామక ఎంపిక ప్రక్రియలో ఎంపికైన అభ్యర్థులను సంస్థ ప్రతినిధులు, పుల్లారెడ్డి కళాశాలడైరెక్టర్ వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ కర్నాటిమాధవరెడ్డి అధ్యాపకులు వేల్పులనాగరాజు, గడ్డంశ్రీహరి తదితరులు అభినందించారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి

*మధిరటౌన్,ఏప్రిల్12ప్రభాతవార్త*



హైదరాబాద్‌లో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 125అడుగుల బృహత్ అంబేద్కర్ విగ్రహాన్ని ఈనెల 14న ఆవిష్కరించనున్న వేడుకను,సభను విజయవంతం చేయాలని జాగృతి నియోజకవర్గ ఇంఛార్జ్ బొబ్బిళ్ళపాటిబాబూరావు ప్రజలను కోరారు. అంబేద్కర్ జయంతినాడు ప్రతి ప్రాంతంలో ఆయన విగ్రహాలకు నివాళులర్పించడంతో పాటు మొక్కలను నాటాలని జాగృతి,బిఆర్ఎస్ శ్రేణులను కోరారు. పగిడిపల్లివినోద్,దోర్నాలదివాకర్,మోషే తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్‌లో సీటు సాధించిన ఆదర్శ విద్యార్థి నిహన్

*కాటారం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో 5వ తరగతి చదువుతున్న గారెపల్లి గ్రామానికి చెందిన ఈర్నాల నిహన్ సైనిక్ స్కూల్‌లో సీటు సాధించాడు. ఇటీవల జరిగిన ఎంపిక పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి కరీంనగర్‌లోని రుక్మాపూర్ సైనిక్ స్కూల్(సిబియస్ఈ)లో 6వ తరగతిలో సీటు సాధించాడు. విద్యార్థి నిహన్, అతని తల్లిదండ్రులు సంధ్య-సుమన్ దంపతులను పాఠశాల ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, పలువురు అభినందనలు తెలిపారు.




## ఉరేసుకొని యువకుడు మృతి

*కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:*



ఉరేసుకొని 17 ఏళ్ల యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని జీఆర్‌బస్తీలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. జీఆర్‌బస్తీకి చెందిన ఇందుపల్లి అరుణ్‌కుమార్ , రజితల కుమారుడు అభినవ్ (17) గంజాయికి బానిసయ్యాడు. గంజాయి సేవించే అలవాటు ఉండటంతో బుధవారం ఫుల్లుగా మత్తు సేవించి ఇంట్లో టీవీలు, సామాన్లు మొత్తం పగలగొట్టాడు. తండ్రి అరుణ్‌కుమార్ సింగరేణిలో విశ్రాంత ఉద్యోగి. ఇంట్లో గొడవ చేయడంతో పోలీసులకు చెప్తామని తల్లిదండ్రులు బెదిరించి బయటికి వచ్చారు. దీంతో ఇంట్లో అభినవ్ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తిరిగి ఇంట్లోకి వెళ్లి చూసే సరికి మృతి చెంది ఉన్నాడు. ఇది చూసిన తల్లిదండ్రులు నిర్ఘాంతపోయారు. వెంటనే త్రీటౌన్ పోలీసులు అక్కడికి చేరుకొని వివరాలు నమోదు చేసుకొని మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

## కేసీఆర్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



*పాల్వంచ, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న పలు సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక పాత ఆర్డీవో కార్యాలయం సమావేశ మందిరంలో రూ.1.12 కోట్ల విలువైన కల్యాణలక్ష్మి చెక్కులను 111 మంది లబ్దిదారులు అందజేశారు. సీఎం కేసీఆర్ పేద ప్రజలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, వృద్దులకు పెన్షన్లు, రైతులకు రైతుబంధు, రైతుబీమా, దళితులకు దళితబంధు పథకాలు అమలు చేసి గొప్ప వ్యక్తిగా కేసీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగా ప్రసాద్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, పెద్దమ్మగుడి చైర్మన్ మహిపతి రామలింగం, డైరెక్టర్లు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, బేతంశెట్టి విజయ్, సొసైటీ డైరెక్టర్ కనగాల నారాయణరావు, ఆత్మకమిటీ డైరెక్టర్ కాల్వ ప్రకాష్‌రావు, జగన్నాథపురం సర్పంచ్ అనిత, బీఆర్ఎస్ అధ్యక్షుడు మల్లెల శ్రీరాంమూర్తి, నాయకులు కొత్తపల్లి సోమయ్య, దుర్గాప్రసాద్, కుర్ర రాములు పాల్గొన్నారు.

## పదిరోజుల్లో పెళ్లి..అంతలోనే

**యువతి ఆత్మహత్య**

*కరకగూడెం,ప్రభాతవార్త:*

పదిరోజుల్లో పెళ్లి అంతలోనే యువతి ఆత్మహత్యకు ఒడి గట్టింది.ఈ ఘటన రేగుళ్లలో విషాదం నింపింది.మృతురాలి కుటుంభ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కరకగూడెం మండలంలోని రేగుళ్ల గ్రామానికి చెందిన జనగం మానస(20)కు అదే గ్రామానికి చెంది చప్పిడి ప్రశాంత్‌తో వివాహం చేసేందుకు అన్ని ఏర్పాట్లు అవుతున్నాయి,ఈ నెల 22న ముహూర్తం కూడా ఖరారు చేశారు.మృతురాలి తండ్రి పుల్లయ్య,సోదరుడు చందు మధ్య గోడవ జరిగింది ఈ విషయంపై బుధవారం తండ్రి పుల్లయ్య కరకగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు.మంగళవారం రాత్రి మానస సోదరుడు చందు పెళ్లి పత్రికలను కాలబెట్టాడు ఈ నేపథ్యంలో మనస్థాపానికి గురైన మానస పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడింది కుటుంభ సభ్యుల ఫిర్యాదు మేరకు కరకగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చీమలపాడు అగ్నిప్రమాద ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**- ఏం వెలగబెట్టారని ఆత్మీయ సమ్మేళనాలు**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



*కొత్తగూడెం, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:*


అధికార బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ఆత్మీయ సమ్మేళనాలు ఏం సంకేతాలు ఇవ్వడానికో అర్థం కావడట్లేదని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆగ్రహ ంవ్యక్తం చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం కారేపల్లి మండలంలోని చీమలపాడులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం పేరుతో నాయకులు, కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతికి, 8 మంది క్షతగాత్రుల కుటుంబాలకు అధికార బీఆర్ఎస్ పార్టీదే బాధ్యత అని అన్నారు. బాధిత కుటుంబాలకు ఎంపీ నామా నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్‌లు బాధనయత వహించడమే కాకుండా బాదిత కుటుంబాల వారికి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అధికార బీఆర్ఎస్ సార్లు అధికారం చేజిక్కించుకున్నప్పటికీ ఎన్నికలకు ఇంకా సమయం ఉన్న ఇప్పటి నుంచే పరోక్ష ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టి పెద్ద మొత్తంలో డబ్బులను ఖర్చు చేస్తోందని ఆరోపించారు. అందులో భాగంగానే చీమలపాడు ఘటన చోటు చేసుకుందని ఆగ్రహం వ్యక్తం చేధిరు. దీపావళి సందర్భంగా దుకాణదారులకు టపాకాయలు అమ్ముకోవడానికి లైసెన్సు ఇవ్వడానికి సవాలక్ష కండీషన్లు పెట్టే అధికారులు అధికార పార్టీ సభలు, సమావేశాలు, ర్యాలీలు, పాదయాత్రలకు ఏ విధంగా బాణసంచా కాల్చేందుకు అనుమతులు ఇస్తున్నారనేది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలిందన్నారు. వేసవికాలం మరి ముఖ్యంగా పూర్తి గ్రామీణ ప్రాంతమైన చీమలపాడు లాంటి ప్రాంతంలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడమే ఎక్కువైతే అలాంటి ప్రదేశాల్లో ఇష్టారాజ్యంగా బాణసంచా కాల్చి ఇద్దరు మృతికి, ఎనిమిది మంది క్షతగాత్రులు కావడానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, క్షతగాత్రుల కుటుంబాలకు రూ.50 లక్షలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో గందం మల్లికార్జున్‌రావు,సాయి, శనిగరపు నిరంజన్‌కుమార్, మాలోత్ వీరు నాయక్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిపై వీధికుక్కల దాడి - ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స

*పాల్వంచ, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:*







పాల్వంచ పట్టణంలోని వికలాంగుల కాలనీకి చెందిన రహీం కుమారుడు వాహిత్ ఎంపీయూపీఎస్ పాఠశాలలో 3వ తరగతి పరీక్ష రాసి ఇంటికి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో శివనగర్ వద్ద వీధి కుక్కలు అతన్ని వెంబడించి దాడి చేశాయి. ఈ దాడిలో వాహిద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న తండ్రి రహీం ఆందోళన చెందాడు. వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. వీధి కుక్కలు ఇలా రెచ్చిపోతుంటే తమ పిల్లలను ఎలా బయటికి, బడికి పంపించాలంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసీం వారిని పరామర్శించి ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వం పాల్వంచ మున్సిపాలిటీ వారు తగు చర్యలు తీసుకోవాలని, వీధికుక్కలను నిర్మూలించాలని అన్నారు. కుక్కల దాడితో పిల్లలు తీవ్రంగా గాయపడుతున్నారని, ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు.

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా చందా వెంకటరత్నమ్మ

*కరకగూడెం,ప్రభాతవార్త:*

కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలుగా చందా వెంకటరత్తమ్మను నియమిస్తూ బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య భద్రాచలం పార్టీ కార్యాలయంలో చందా వెంకటరత్తమ్మను నియమిస్తున్నట్లు నియామక పత్రం రత్తమ్మకు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్యకు కృతజ్ఞతలు తెలిపారు..



## పంచాయతీ కార్యదర్శుల సేవలు ప్రశంసనీయం

**-ఎంపిపి దావు వినోద, జడ్పీటీసీ గొర్రె సాగర్**

*చిట్యాల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

గ్రామాల అభివృద్ధి కోసం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేసిన సేవలు ప్రశంసనీయమని ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నాలుగేళ్ల సర్వీసును విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపిపి, జడ్పీటీసీలు హాజరై మాట్లాడారు. జేపిఎస్‌ల సమస్యలను ప్రభుత్వం త్వరలో పరిష్కరించబో తుందని తెలిపారు. ఎంపిడిఓ రామయ్య, ఎంపిఓ రామకృష్ణ, సూపరిండెంట్ మహమ్మద్ హూస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.



# కేసీఆర్, కేటీఆర్‌లను విమర్శించే అర్హత మీకు లేదు

**- బీఆర్ఎస్ వల్లనే మీకు ఇంత పేరు వచ్చింది**
**- అన్ని మర్చిపోయి మాట్లాడటం సరికాదు**
**- బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి**

*కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన ఆత్మీయ సమ్మేళనం అట్టర్ ప్లాఫ్ అయిందని... అందుకే మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదని, అదే రోజు రాత్రి జరిగిన విలేఖరుల సమావేశంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లను విమర్శించారని, వారిని విమర్శించే అర్హత మీకు లేదని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి అన్నారు. పొంగులేటి ఉమ్మడి జిల్లాలో ఒక్క ఎమ్మెల్యే కూడా గెలవడని చెప్పడం సరికాదని, ఆయన మాటల్లోనే అర్థమవుతోంది ఆయన ఎంత అక్కసుతో ఉన్నాడో, పొంగులేటి మనస్తత్వం ఏంటో అర్థమవుతోందని అన్నారు. శీనన్న మీకు ఇంత పేరు రావడానికి బీఆర్ఎస్ పార్టీయే కదా కారణం... మీకు ఎంత స్వేచ్ఛ ఇచ్చింది. 2918లో సీటు కోల్పోయినా కానీ మీకు మంచి గౌరవంతో పాటు ఎస్కార్ట్ ఇచ్చారు. ఏ జిల్లాలోనైనా తిరిగే హక్కు ఇచ్చారు. కేటీఆర్ గారు మీకు ఎంతో స్నేహం ఇచ్చారు. కేటీఆర్‌తో ఉన్న స్నేహభావం వల్లనే ఖమ్మం జిల్లాలో పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ ద్వారానే మీకు జిల్లాలో ఇంత పేరు వచ్చింది. బీఆర్ఎస్ ద్వారానే మీకు అన్ని విధాలుగా కలిసొచ్చాయి. మీ కుమారుడి పెళ్లికి 2 లక్షల మంది వచ్చారంటే అది బీఆర్ఎస్ వల్లనే. మీకు ఆత్మీయ సమ్మేళనాలు పెట్టినప్పుడు భోజనాలు పెడుతున్నారు. అప్పుడు అర్థమవుతోంది కదా ఎంత మంది వస్తున్నారో. అవినీతి గురించి మాట్లాడే అర్హత మీకు లేదు. దయచేసి మీరు కేసీఆర్, కేటీఆర్‌లను విమర్శించవద్దు. ఇకముందు ఇలా చేస్తే ఖచ్చితంగా మీరు జిల్లాలో పర్యటించే సమయంలో అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నారు.




## ప్రజాపోరు యాత్రను విజయవంతం చేయండి

*జూలూరుపాడు, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:*



ఈ నెల 14 నుంచి మే 14వ తేదీ వరకు ఇంటింటా సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజాపోరు యాత్రను విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు ఆయన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. బీజేపీ హటావో దేశ్‌కి బచావో అనే నినాదంతో దేశవ్యాప్తంగా ప్రజల వద్దకు వెళ్లి మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలతో దేశ సమైక్యత, సమగ్రతలకు ప్రమాదం వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. ఈ నెల 14న చర్లలో ప్రారంభమై యాత్ర 19వ తేదీన మండల కేంద్రానికి చేరుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చాంద్‌పాషా, బుడెన్ పాషా, పగడాల అఖిల్, ఎలబాక రాంబాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

*కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:*



గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆర్మడ్ రిజర్వు విభాగానికి చెందిన కానిస్టేబుల్ బాలాజీ కుటుంబానికి రూ.16 లక్షల భద్రతా ఎక్స్‌గ్రేషియా నగదును, సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ ముత్తయ్య కుటుంబానికి చేయూత ఫండ్ లక్ష రూపాయల నగదును చెక్కుల రూపంలో ఎస్పీ వినీత్ అందించారు. పోలీస్‌శాఖలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ మధుసూదన్‌లు పాల్గొన్నారు.

## పీవీకేలో వైండింగ్ ఇంజన్ జనరేటర్ ప్రారంభం

*కొత్తగూడెం, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:*

సింగరేణికొత్తగూడెం ఏరియా పీవీకే 5 గనిలో వైండింగ్ ఇంజన్ జనరేటర్‌ను డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వరరెడినడ చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఏరియా యాక్టింగ్ జీఎం సుధాకర్, కార్పోరేట్ సేఫ్టీ జీఎం గురవయ్య, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, ఏజెంట్ బైర రవీందర్, గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, పిట్ ఇంజనీర్ శ్రీనివాస్, పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, సతీష్, రామకృష్ణ, ఈశ్వరయ్య, సుభాష్, రమణ, వైండింగ్ ఇంజన్ ఆపరేటర్లు రాసూరి శంకర్, డీవీ రమణ, ఏఐటీయూసీ యూనియన్ నుంచి జి.వీరస్వామి, బ్రాంచి సెక్రటరీ హుమాయూన్ తదితరులు పాల్గొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా టీబీజీకేఎస్ చేస్తున్న పోరాటాలు, యాజమాన్యానికి ఇస్తున్న వినతులకు స్పందించి ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అన్ని యూనిట్లు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## కూరా బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**- చుంచుపల్లి సీఐ రమాకాంత్**

*లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:*




కూరా బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్, ఆర్యవైశ్య మహాసభ లక్ష్మీదేవిపల్లి మండలం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా సీఐ రమాకాంత్ పాల్గొని మజ్జిగ పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ... గత 12 సంవత్సరాలుగా అనేక రకాల సేవా కార్యక్రమాలు కూరా బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ ద్వారా ఫౌండేషన్ చైర్మన్ కూరా శ్రీధర్‌ని అభినందించారు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉంటున్నటువంటి ఈ రోజుల్లో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాన్ని ట్రస్టు ద్వారా చేయడం చాలా సంతోషమైన విషయం ఇకముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాన్ని చేయాలని కూరా శ్రీధర్‌ను అభినందించారు. ఈకార్యక్రమంలో కూరా శ్రీధర్, దారా రమేష్, కూరా పవన్ కుమార్, వేమిశెట్టి శ్రీనివాస్, రిటైర్డ్ లెక్చరర్ చారుగుండ్ల నాగేశ్వరరావు, డైమండ్‌రావు, వందనపు రాము, తరుణ్, శ్రీరాములు, చందా శ్రీనివాస్, చిత్తలూరి వెంకటేశ్వర్లు, ఇ.శ్రీనివాస్, దారా ధీరజ్, బాలమురళీకృష్ణ, వైశ్య సోదరులు పాల్గొన్నారు.

## ఆత్మీయసమ్మేళనంలో జరిగిన ఘటన బాధాకరం

*జూలూరుపాడు, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:*

కారేపల్లి బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో జరిగిన ఘటన బాధాకరమని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి కుటుంబాలను ఆదుకోవాలని జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డు కృష్ణయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికార అహంకారంతో ఇష్టానుసారంగా బాణసంచాలు పేల్చి బీభత్సం సృష్టించి ముగ్గురు మరణానికి, ఆరుగురు తీవ్ర గాయాలు కావడానికి కారణమైన ప్రజా ప్రతినిధులపై కేసులు నమోదు చేయాలని అన్నారు. గాయాల పాలైన వారికి మెరుగైన వైద్యం అందించి ప్రతీ కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ప్రతీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లకావత్ లచ్చు నాయక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తాళ్లూరి అచ్చయ్య, నాయకులు బానోత్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

*కొత్తగూడెం, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా యాజమాన్యం ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన రుద్రంపూర్ ఆర్‌సీవోఏ క్లబ్‌లో నిర్వహించే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి 132వ వేడుకల ఏర్పాట్లపై ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ నాయకులతో ఏరియా ఇంచార్జి జీఎం సుధాకర్‌రావు సమీక్షించారు. ఏరియాలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు యాజమాన్యం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించిందని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. జయంతి సందర్భంగా నిర్వహించే వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు పాల్గొనాలని, వారికి ఉత్తమ వ్యాసరచన రాసిన వారికి కమిటీ మెంబర్లు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందిస్తారని, ఐదుగురికి కన్సోలేషన్ బహుమతులకు ఎంపిక చేసి ఎంపిక అయిన వారికి 14వ తేదీన జరిగే వేడుకల్లో బహుమతులు ఇస్తారన్నారు. ఈ సమావేశంలో ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, ఏజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, సీనియర్ పీవో సుధాకర్, సింగరేణి కాలరీస్ ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వరరావు, ఏరియా ఎస్సీ లైజన్ ఆఫీసర్ కలవల చంద్రశేఖర్, కొత్తగూడెం ఏరియా ఎస్టీ లైజన్ ఆఫీసర్ బి.రాందాస్, కమిటీ మెంబర్స్ టి.వీరన్న, పొనగంటి అంకుష్, ఎనగందుల వెంకటేశ్వర్లు, హీరాలాల్, ప్రసాద్, మేఘనాధ్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అభయ హస్తం

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**

*పాల్వంచ టౌన్, ఏప్రిల్ 12 - ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అభయహస్తం అని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. మండలంలోని మొండికట్ట, మందెరి కలపాడు, కారెగట్టులో హాత్ సే హాత్ అభియాన్ జోడో యాత్ర నిర్వహించారు. కాళేశ్వరి కట్టి కమిషన్లు దండుకున్న కేసీఆర్ మెషన్ భగీరథ నీళ్ల ఊసే మరిచారని, కారెగట్టు, మందెరికలపాడు, మొండికట్ట గ్రామాల్లో నీళ్ల లేక ప్రజలు ఇబ్బందులు పడుతూన్నరని, ఇంటింటికీ నల్లా అన్న కేసీఆర్ వారానికి ఒకసారి కూడా నీళ్ల ఇచ్చే పరిస్థితి లేదన్నారు. అర్హత కలిగిన వారికి పెన్షన్లు రావడం లేదని, పెన్షన్లు తీసుకుంటున్న వారికి కూడా నెల నెలా అందడం లేదని, డబుల్ బెడ్‌రూంలు వస్తే అందులో తల దాచుకుందామనుకున్న పేదవాడు అసలు అవి ఎలా ఉంటాయోకూడా చూసే పరిస్థితి లేదని, బంగారు తెలంగాణ అవుతుందనుకున్న ప్రజలు జీతాలు రాక అప్పుల పాలవుతున్నారన్నారు. కొండం వెంకన్న గౌడ్, మనోహర్‌రావు, శ్రీనివాసరావు, బుడగం మోహన్‌రావు, మల్లూరు సీతారాములు, రవి, రాములమ్మ, బండిసారయ్య, కిరణ్, బందారి వేణు, మాజీ సర్పంచ్ శెట్టిపల్లి రమాదేవిలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ప్రజలను పంపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## - టెలికాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనుదీప్

కొత్తగూడెం, ఏప్రిల్ 12 - (ప్రభాతవార్త):

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు జిల్లాలోని 5 నియోజకవర్గాల్లో నుంచి ప్రజలను పంపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుంచి సీఎస్ శాంతికుమారి ఏర్పాట్లపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని 5 నియోజకవర్గాల నుంచి 1500 మందిని పంపేందుకు జాబితా సిద్ధం చేసినట్లు చెప్పారు. జిల్లా నుంచి 26, మహబూబాబాద్ నుంచి రెండు, ములుగు జిల్లా



నుంచి రెండు బస్సులు పంపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ప్రయాణంలో అల్పాహారం, భోజనాలు ఏర్పాట్లపై ప్రత్యేకంగా జిల్లా అధికారులను, తహసీల్దార్లను నియమించినట్లు చెప్పారు. హైదరాబాద్‌కు సుదూరంగా ఉన్న భద్రాచలం, పినపాక, అశ్వారావుపేట నియోజకవర్గాల నుంచి ప్రజలు బయల్దేరేందుకు 13వ తేదీ రాత్రి నియోజకవర్గ తహసీల్దార్ కార్యాలయాల్లో బస్సులు అందుబాటులో ఉంటాయని అన్నారు. భోజనాలు ఏర్పాటు చేసిన నార్కట్‌పల్లి శబరి గార్డెన్‌లో అత్యవసర చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సభా ప్రాంగణానికి మధ్యాహ్నం ఒంటిగంట వరకు చేరుకునే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్వో అశోక్ చక్రవర్తిలు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి సంక్షేమ పథకాలు

## -రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

## -బీజేపీ జాతీయ మీడియా కో-ఆర్డినేటర్ కేవీ రంగాకిరణ్

మణుగూరు, (ప్రభాతవార్త), ఏప్రిల్12:



ప్రధాని నరేంద్రమోడీ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి సంక్షేమ పథకాలు చేపడుతూ దేశప్రజల మన్ననలు పొందుతున్నారని బీజేపీ జాతీయ మీడియా కో-ఆర్డినేటర్, ఓబీసీ కేవీ రంగాకిరణ్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం చెరువుముందు సింగారం గ్రామంలో నిర్వహించిన పల్లె పల్లెకు ఓబీసీ ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ అధికారంలోకి రావాడం ఖాయమన్నారు. కేసీఆర్ నియంత ప్రభుత్వాన్ని అంతమొందించేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తొలుత గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు, పున్నం భిక్షపతి, మేర్గు రవీంద్రనాథ్, సరస్వతీ, వెంకటేశ్వర్లు, లింగంపల్లి రమేష్, దుర్గారావు, కిషోర్‌బాబు, నాగమణి, శ్రీనివాసరావు, నాగేంద్రప్రసాద్, శ్రీనివాస్, ప్రభుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి పలువురు పట్టణ నాయకులు రాజీనామా

ఇల్లెందు, (ప్రభాతవార్త) :



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యంత ప్రజాభిమానం కలిగినవంటి తమ అభిమాన నాయకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం సరైంది కాదని ఎన్నికలు వచ్చినప్పుడల్లా శ్రీనివాసరెడ్డి సేవలు వినియోగించుకొని అనంతరం పక్కన పెట్టడం జరిగిందని ఇల్లెందు పట్టణానికి చెందిన పలువురు కోరం కనకయ్య అభిమానులు తెలిపారు. బుధవారం స్థానిక కనకయ్య క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పొంగులేటి అభిమానులు బీఆర్ఎస్ పార్టీపై అసహనం వ్యక్తం చేసినా కార్యకర్తలకు సర్దిచెప్పి ఒప్పించారే తప్ప ఏనాడూ పార్టీ లైన్ దాటలేదన్నారు. పార్టీలోని కొందరు పెద్దలు పలుమార్లు అవహేళన చేస్తూ విమర్శలు చేసినటువంటి వారిని అదిష్టానం హెచ్చరించక పోగా పొంగులేటి శ్రీనివాసరెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్‌చేయడం లాంటి అనైతిక చర్యల వల్ల తాము మనస్తాపానికి గురయ్యామని తెలిపారు. తమ నాయకునికి మద్దతుగా ఇల్లెందు పట్టణంలోని 24 వార్డులకు చెందిన ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీకి మూకుమ్మడి రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించారు. రాజీనామాలు చేసిన వారిలో పట్టణ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్ల శ్రీనివాసరావు, నందకిశోర్, పత్తి రంజిత్, పెద్దినేని హరినాథ్‌బాబు, పెండ్యాల రాజు, బొల్లి రాజు, శివరాత్రి ఎల్లయ్య (ఉపసర్పంచి), రామ్‌రెడ్డి, మహమ్మద్, మున్న, మహమూద్, వెంకన్న, ఎలమందరావు, నీలపు రమేష్, కౌశిక్, పూనమ్‌సింగ్, దుర్గ, ఎల్లయ్య, మల్లయ్య, భరత్, సిహెచ్ రమేష్, వీరస్వామి, వెంకటేశ్వర్లు, సంతోష్‌పాసి, శ్రీనివాస్, కుంట రాజుతో పాటు మరికొందరు రాజీనామా చేసినట్లు ప్రకటించారు.

# మణుగూరులో విస్తృతంగా పర్యటించిన ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు, (ప్రభాతవార్త), ఏప్రిల్12:



మణుగూరు పట్టణంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బుధవారం విస్తృతంగా పర్యటించారు. ఆయన తొలుత పట్టణంలోని ఆయా వార్డుల్లో పర్యటిస్తూ అంతర్గత రోడ్లు, డ్రైన్లు పరిశీలించారు. అక్కడి ప్రజలతో మాట్లాడి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలు



వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తానని వారికి తెలిపారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, అడపా అప్పారావు, యాదగిరి గౌడ్, వట్టం రాంబాబు, సృజన్, రవి పాల్గొన్నారు.

# కుక్కలదాడిలో గాయపడిన బాలుడికి ఆర్థిక సహాయం

పినపాక, (ప్రభాతవార్త) :

మండల పరిధిలోని జానారం గ్రామానికి కర్రీ ప్రేమ్ రాహుల్ అనే 6 సంవత్సరాలు గల అబ్బాయిని కొన్ని రోజుల క్రితం వీధి కుక్కలు దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. మొహం మొత్తం బాగా గాయాలు అయ్యాయి. భద్రాచలం హాస్పిటల్‌లో చికిత్స తీసుకున్నారు. సారయ్యకు గత 10 సంవత్సరాల క్రితం ఆక్సిడెంట్ అయి ఒక కాలు సర్జరీ అయింది. కుటుంబ పోషణ చాలా ఇబ్బందిగా మారింది. హాస్పిటల్ ఖర్చులకు కూడా లేకుండా ఇబ్బంది పడుతున్న తరుణంలో విషయం తెలుసుకున్న మంగపేట మండలం జ్వాలా యూత్ స్పందించి సామాజిక మాధ్యమాల ద్వారా దాతల సహకారంతో రూ.10వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం జ్వాలా యూత్ సభ్యులు మాట్లాడుతూ.. దాతల సహకారం మరువలేనిది, మీరు చేసే సహాయం ఆ దేవుడు మీకు ఏదో ఒక రకంగా అందజేస్తారు. ఆపదలో ఉన్నవారికి మీకు తోచినంత సహాయం చేయండి అని అన్నారు. జ్వాలా యూత్ అండ్ ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్, ఉపాధ్యక్షులు కస్పా ముకుందం, పాల్గొన్నారు.

# ఈ నెల 14న జరిగే ప్రజాచైతన్య యాత్రను జయప్రదం చేయండి

## -సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు

చర్ల, (ప్రభాతవార్త):

ఈనెల 14న చర్లలో జరిగే సీపీఐ ప్రజా పోరు, ప్రజా చైతన్య యాత్ర, ప్రారంభ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు వాల్ పోస్టర్స్ విడుదల చేశారు. అనంతరం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కల్లూరి మాట్లాడుతూ.. సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా తెలంగాణలోని 119 నియోజకవర్గాలలో, 33 జిల్లాల్లో ఈ ప్రజాపోరు, యాత్రలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు, ప్రధానంగా దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను అమలు పర్చాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, సర్వే చేసిన ప్రతి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వలస ఆదివాసీ గిరిజనులకు ఎస్‌టీ సర్టిఫికెట్స్ ఇవ్వాలని, రెవెన్యూ గ్రామాలుగా ప్రకటించాలని, తునికాకు పెండింగ్ బోనస్ విడుదల చేయాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని, గిరిజన బందు ఇవ్వాలని, సీతమ్మ సాగర్ కొరగడ్డ నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలని, చర్లలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతా3జీ, మండల కార్యదర్శి , సహాయ కార్యదర్శి పాల్గొన్నారు.

# ఎర్రజెండాకే వన్నె తెచ్చిన నాయకులు కుంజా బుజ్జి

## -దేశానికి పట్టిన చీడ బిజేపీ

## -కుంజా బొజ్జి వర్ధంతి సభలో మాజీ ఎంపీ మిడియం, సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్

భద్రాచలంఅర్బన్, (ప్రభాతవార్త) :

మతం, కులం, ప్రాంతం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టి ప్రజల మధ్య అంతరాలు పెంచుతున్న బిజేపీ నేతృత్వంలోనే నరేంద్రమోడీని గద్దె దించడమే అమరజీవి కామ్రేడ్ కుంజా బుజ్జికు ఇచ్చే ఘననివాళి అని సీపీయం సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ డా.మిడియం బాబురావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.జే.రమేష్‌లు అన్నారు. సీపీయం సీనియర్ నేత, ఏజెన్సీ ముద్దుబిడ్డ, మాజీ ఎమ్మెల్యే, అమరజీవి కామ్రేడ్ కుంజా బుజ్జి ద్వితీయ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గద్దం స్వామి అధ్యక్షతన రాజుపేటలో జరిగింది. ముందుగా కుంజా బుజ్జి స్మారక స్థూపం వద్ద పార్టీ పతాకాన్ని మాజీ ఎంపీ డా.మిడియం బాబురావు ఆవిష్కరించారు. బుజ్జి చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.జే.రమేష్ పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సభలో వారు మాట్లాడుతూ .. మార్క్సిజం




సిద్ధాంతాన్ని కుంజా బుజ్జి ఆచరణాత్మకంగా చూపించిన వ్యక్తి అని, ప్రజల సమస్య పట్ల స్పందించే గుణం ఆయనదని, మార్క్సిజం ఏం చెప్పిందో అది అమలు చేయడానికి కృషి చేశారని కొనియాడారు. అనేక ఆటుపోట్లను, అవాంతరాలను, శత్రుదాడులను ఎదుర్కొన్న మహనేత అని, అనేక పోరాడాలకు నాయకత్వం వహించారని గుర్తుచేశారు. నాటి నక్సలైట్లు బుజ్జిపై దాడి చేసి సీపీయం జెండాను వీడాలని, లేకుంటే చంపుతామని బెదిరించినా ఎత్తిన జెండా దించకుండా ముందుకు సాగిన ధైర్యశీలి బుజ్జి అని అన్నారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన నీతి, నిజాయితీగా, నిరాడంబర జీవితం గడుపుతూ ఎర్రజెండాకే వన్నె తెచ్చిన మహనేత అని కొనియాడారు. కుంజా బుజ్జి చివరి రోజుల్లో నేను బ్రతికుండగానే బీజేపీని ఓడించి నరేంద్రమోడీని గద్దె దించడం చూడాలని, అదే నా చివరి కోరిక అని అన్నారని పేర్కొన్నారు. అందుకు కారణం బీజేపీ మతతత్వ ఫాసిస్టు విధానాన్ని అమలు చేస్తుందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ రాజ్యాంగం మౌళిక అంశాలపై బిజేపీ దాడి చేస్తుందని, కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజలు మధ్య చిచ్చు పెడుతూ భారత రాజ్యాంగ స్థానంలో మనుస్మృతిని తీసుకు వచ్చి దేశాన్ని మరింత వెనక్కి తీసుకెళ్ళేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని విమర్శించారు. కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని, మోడీని గద్దె దించడమే అమరజీవి కామ్రేడ్ కుంజా బుజ్జికు మనం ఇచ్చే ఘననివాళి అని అన్నారు. ఈ వర్ధంతి సభలో సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మాచారి, ఎం.బీ.నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, సున్నం గంగా, పార్టీ సీనియర్ నాయకులు జీఎస్ శంకర్‌రావు, బిబిజి తిలక్, లయన్స్ క్లబ్ నాయకులు పల్లింటి దేశప్ప, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, బి.వెంకటొరెడ్డి, వై.వెంకటరామారావు, సీ.సంతోష్‌కుమార్, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డీ.సీతాలక్ష్మి, యు.జ్యోతి, ఎన్.నాగరాజు, బీ.కుసుమ, కుంజా శ్రీనివాస్, మందా రమణయ్య, జీ.లక్ష్మీకాంత్, కోరాడ శ్రీనివాస్, చేగొండి శ్రీనివాస్, ఎస్.భూపేంద్ర, నాగలక్ష్మి, కనకశ్రీ, పాల్గొన్నారు.




# సీపీయం పార్టీ ఆధ్వర్యంలో కుంజా బుజ్జి ద్వితీయ వర్ధంతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు కుంజా బుజ్జి ద్వితీయ వర్ధంతి సందర్భంగా దుమ్ముగూడెం మండలం సీపీయం పార్టీ, సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం కుంజా బుజ్జికి ఘనంగా నివాళులు అర్పించారు. ములకపాడులోని సీపీయం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కుంజా బుజ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుంజా బుజ్జి అందరి వాడు అని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో మచ్చలేని నాయకుడిగా కొనసాగాడని వారు గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భద్రాచలం డివిజన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కుంజా బొజ్జి హయాంలో జరిగాయని, వారు తెలిపారు.



-మారాయిగూడెం గ్రామంలో : మాజీ ఎమ్మెల్యే కుంజా బుజ్జి ద్వితీయ వర్ధంతిని టీఏజీఎస్ మండల కార్యదర్శి, మారాయిగూడెం సర్పంచ్ టి.తిరుపతిరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుంజా బుజ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొడాలి లోకేష్‌బాబు, మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, సరియం రాజమ్మ, సర్పంచ్ కల్లూరి దేవీ, పలువురు సీపీయం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక మాఫియా ఆగడాలు అరికట్టాలి

సారపాక, ప్రభాతవార్త :



గత రాత్రి ఇసుకదారులు బండిని ఆపారన్న నెపంతో మున్నూరు కాపు సంఘ సభ్యుడు నియోజకవర్గ యువజన నాయకుడు చల్లకోటి పూర్ణచంద్రరావుపై ఇసుక మాఫియా దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న వారికి తగిన శిక్ష విధించాలని మున్నూరు కాపు సంఘం నాయకులు సంబంధిత అధికారులను కోరారు. అలాగే ఇసుక మాఫియాను అరికట్టే సమాజంలో ఇలాంటి పరిణామాలు జరగడం సమాజపు హితవు కాదని, అందుకు అధికారులు చొరవ తీసుకోవాలని మున్నూరు కాపు సంఘం తరుపున కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు తోడేటి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు వారాల కనకారావు, ప్రధాన అధ్యక్షురాలు ఆకుల పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి గణిత పరీక్షలలోని ఆ ప్రశ్నలకు గ్రేస్ మార్కులు కలపాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



తెలంగాణ మ్యాథ్స్ ఫోరం (టీఎంహెచ్) 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో వచ్చిన 6,9,11,14 ప్రశ్నలకు గ్రేస్ మార్కులు కలపాలని శ్రీనన్నపనేని మోహన్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయులు బుధవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రభుత్వం విద్యార్థులకు అందజేసిన పాఠ్యపుస్తకంలోని ప్రశ్నలకు సంబంధించిన మోడల్ ప్రశ్నలు కాకుండా ప్రైవేటు పబ్లిషర్స్ ప్రచురించిన పుస్తకాల నుండి ప్రశ్నలను కాపీ చేసి 10వ తరగతి గణితం పబ్లిక్ పరీక్షలలో ఇచ్చినందున తెలివైన విద్యార్థులు కూడా మెరిట్ మార్కులు సాధించడం కష్టతరంగా మారిందని వాపోయారు. కావున ఆ ప్రశ్నలకు విద్యార్థులు నష్టపోకుండా గ్రేస్ మార్కులు కలిపేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు జి.వెంకటేశ్వర్లు, కే.శ్రీనివాసరావు, ఎస్.కృష్ణ, సీ.హెచ్.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామం వద్ద ఆర్టీసీ బస్టాండ్ నందు బుధవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. భద్రాచలం డిపో మేనేజర్ విజ్ఞప్తి మేరకు లక్ష్మీనగరం గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్ సహకారంతో ప్రయాణికుల సౌకర్యం కోసం త్రాగునీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఉపసర్పంచ్ గుడ్ల రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్టీసీ సిబ్బంది ఎం.వీ.రావు, పలువురు లక్ష్మీనగరం గ్రామస్తులు, ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాచైతన్య యాత్ర గోడపత్రికలు ఆవిష్కరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 14 వ తేదీ నుండి నెల రోజుల పాటు జరిగే ప్రజా చైతన్య యాత్ర గోడ పత్రికలను ఆ పార్టీ నాయకులు రావులపల్లి రవికుమార్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ .. సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి చర్ల మండలం వద్ద జనచైతన్య యాత్ర ప్రారంభం అవుతుందని, అదే రోజు దుమ్ముగూడెం మండలానికి చేరుకుంటుందని, ఈ యాత్రలో సీపీఐ కార్యకర్తలు సానుభూతిపరులు, కార్మికులు, కర్షకులు, ప్రజలు పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కుంజా శ్రీనివాస్, నోముల రామిరెడ్డి, తాటిపూడి రమేష్, బొల్లోజు వేణు, పాయం చలపతి, చిన్నముత్తయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల కోసం సమిష్టిగా పనిచేయాలి

**-ఏఎస్‌పీ, ఏవీఎస్‌పీ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఏజెన్సీలోని ఆదివాసీ హక్కులు, చట్టాల అమలు కోసం ఆదివాసీలంతా సమిష్టిగా పనిచేయాలని గిరిజన సంఘం జాతీయ సలహాదారుడు కొర్సా వెంకటేశ్వరరరావు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని గంగోలు గ్రామంలో ఉన్న రైతు వేదిక వద్ద ఏఎస్‌పీ, ఏవీఎస్‌పీ ముఖ్యకార్యకర్తల సమావేశం బుధవారం ఏఎస్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. 5వ షెడ్యూల్డ్‌లోని హక్కుల కోసం అందరూ కలిసి రావాలని, మన వనరులను మనం సద్వినియోగం చేసుకోవాలని ఆదివాసీ గ్రామాలలో గ్రామకమిటీలు బలోపేతానికి కృషి చేయాలని ఆదివాసీ యువత మనుగడ కోసం, భవిష్యత్తు కోసం సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవీఎస్‌పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూపా నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు తెల్లం నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి నూపా సీతయ్య, డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర, రేసు వీరస్వామి, రేసు ఆదినారాయణ, కొమరం బాలకృష్ణ, పలువురు ఆదివాసీ సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీతానగరంకు చెందిన యువకుడు అదృశ్యం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతానగరం గ్రామానికి చెందిన ఇరుగు క్రాంతి కుమార్ అనే యువకుడు మంగళవారం రాత్రి నుండి కనపడడం లేదని కుటుంబసభ్యులు దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. మంగళవారం రాత్రి సుమారు 9 గంటల ప్రాంతంలో ఇంటి వద్ద నుండి బయటకు వెళ్ళడని, ఇంతవరకు క్రాంతి కుమార్ ఆచూకీ దొరకడం లేదని కుటుంబసభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదృశ్యమైన క్రాంతికుమార్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. క్రాంతి కుమార్ సమాచారం తెలిస్తే 9346388960, 6301492714లకు సమాచారం అందించాల్సిందిగా కుటుంబసభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉండగా యువకుడి అదృశ్యం దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా చైతన్య యాత్రలో కార్మిక వర్గం అత్యధికంగా పాల్గొనాలి

**-ఏఐటీయూసీ కార్యదర్శి బల్ల సాయికుమార్**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:




బీజేపీ హాటావో దేశ్ కి బాచావో పేరుతో దేశవ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తున్న ప్రజాచైతన్య యాత్ర బహిరంగ సభ ఏప్రిల్ 14న సాయంత్రం 5 గంటలకు అంబేద్కర్ సెంటర్ నందు జరుగుతుందని ఈ సభలో కార్మిక వర్గం అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి బల్లా సాయికుమార్ పిలుపునిచ్చారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44 చట్టాలుగా ఉన్నటువంటి కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులు కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని హక్కుల కోసం ఉద్యమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మారెడ్డి శివాజీ, ఎస్వీబీఎస్ నాయుడు, భక్తుల నరసింహులు, రాయల రాములు, పోలిశెట్టి శ్రీనివాస్, గుంజా చెన్నకేశవ, జక్కం గోపి, చాడా శోభన్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## 17న బహిరంగ వేలం పాట

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండల కేంద్రమైన బూర్గంపహాడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు గల రెండు షాపులను విడివిడిగా ఒక సంవత్సరం పాటు అద్దెకు ఇచ్చేందుకు ఈనెల 17న బహిరంగ వేలంపాట నిర్వహించినట్లు పిఎస్‌సిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, పిఎసిఎస్ సెక్రటరీ ప్రసాదులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బహిరంగ వేలంపాటలో అర్హులైన వారు రూ.5వేలు డిపాజిట్ చేయాలని తెలిపారు. డిపాజిట్ చెల్లించిన వారు మాత్రమే పాటలో పాల్గొంటారని, ఇతరులకు అనుమతి లేదని అన్నారు. అత్యధిక ధర పాటదారుడు, పాట పూర్తయిన 24 గంటల లోపే రూ.లక్ష డిపాజిట్ చేయాలని, చెల్లించని యెడల రెండవ పాటదారుడికి హక్కులు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తిగల పాటదారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.




## ఘనంగా సీతారామ లక్ష్మణ సమేత హనుమాన్,శీతలాంబ ప్రథమ వార్షికోత్సవం

అశ్వాపురం,ఏప్రిల్12,ప్రభాతవార్త.



అశ్వాపురంలోని సీతారామ లక్ష్మణ సమేత హనుమాన్ మరియు శీతలాంబ అమ్మవారి(బొడ్రాయి)ప్రథమ వార్షికోత్సవం బుధవారం ఆలయ నిర్వహణ కమిటిసభ్యులు,గ్రామప్రజలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటినుండి భక్తులు బిందెడు నీళ్ళు,పంచామృతాలతో ఆలయానికి చేరుకొని అభిషేకం నిర్వహించి,ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని,స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటిసభ్యులు ఒరుగంటి బిక్షమయ్య,వేములపల్లి రమేష్,తలపునేని కొండలరావు, కొర్లకుంట కోటేశ్వరరావు,కందుల వెంకటయ్య,ముప్పారపు సత్యనారాయణ,చిలకా వెంకటరామయ్య, బొల్లినేని సురేష్,దోసపాటి చింటూ తదితరులు పాల్గొన్నారు.

## భారత జాగృతి జిల్లా అధ్యక్షులు పవన్‌నాయక్‌కు ఘన సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్12:



భారత జాగృతి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన పవన్‌నాయక్‌ను బుధవారం మణుగూరు ఏరియా ఇల్లందు గెస్ట్ హౌస్ నందు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోరె భాస్కర్‌రావు, పలిగల్ల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈపీ ఆపరేటర్ల సమస్య పరిష్కరించాలి

**-మణుగూరు ఏరియా జీఎంకు ఆపరేటర్ల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్12:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఈపీ ఆపరేటర్ల సమస్య పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు నాసర్ పాషా, అశోక్, కుమారస్వామి, జాన్ అబ్రహం, జగదీష్, శ్రీధర్, రవి, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులు అధునాతన వ్యవసాయ విధానాలను అవలంభించాలి

అశ్వాపురం,ఏప్రిల్12,ప్రభాతవార్త.

రైతులు అధునాతన వ్యవసాయ విధానాలను అవలంభిస్తూ అధిక దిగుబడులు సాధించాలని మణుగూరు ఎడిఎ తాతారావు తెలిపారు. బుధవారం అశ్వాపురంలోని రైతువేదికలో నాబార్డ్ మరియు చెస్టెడ్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన ఎడీఎలు మాట్లాడుతూ దేశంలో గడిచిన 75యేండ్లలో వ్యవసాయరంగంలో అనేక మార్పులు సంభవించాయని, అధునాతన వ్యవసాయ పరికరాలు అందుబాటులో కొచ్చాయని, శాస్త్రవేత్తలు నూతన వంగడాలు కనిపెట్టారని, కాలానుగుణంగా రైతులు అధునాతన విధానాలను అవలంభిస్తూ,రసాయనిక



ఎరువులను తగ్గించి,సేంద్రీయ ఎరువులకు ప్రాధాన్యతనిస్తూ అధిక దిగుబడులు సాధించి, అభివృద్ధి చెందాలని తెలిపారు. నాబార్డ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా డిడిఎం సుజిత్‌కుమార్, జిల్లా ఎడిఎ లాల్‌చంద్, డిహెచ్ఎస్ఓ మరియన్న, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంరెడ్డి, స్థానిక ఎపిజివిబి మేనేజర్ ప్రభాకర్, మండల వ్యవసాయాధికారి సాయిశంతన్‌కుమార్, చెస్టెడ్ సంస్థ డైరెక్టర్ ఎన్ఎఎస్‌వి ప్రసాదరావు, కొమ్ముగూడెం, జగ్గారం, తుర్రంవారిగూడెం, సంధ్రలబోడు రైతులు పాల్గొన్నారు.

## ఈ నెల 20న ఇఫ్తార్ విందు

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్12:



ఈ నెల 20న పినపాక నియోజకవర్గంలోని ముస్లీం సోదరులకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా ఇల్లందు గెస్ట్ హౌస్ నందు ముస్లీం మైనార్టీ పెద్దలు, బీఆర్ఎస్ ముస్లీం మైనార్టీ సెల్ నాయకులు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లీం మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు ఎక్కడా లేని విధంగా రంజాన్ పండుగకు పేద ముస్లీం సోదరులకు కానుకలు అందజేస్తున్నారని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ విప్ రేగాను కలిసిన ముస్లీం మైనార్టీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్12:



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును బుధవారం మణుగూరు ఏరియా ఇల్లందు గెస్ట్ హౌస్ నందు అశ్వాపురం మండలం ముస్లీం మైనార్టీ నాయకులు కలిశారు. తొలుత మండలంలోని ముస్లీం మైనార్టీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## అప్రెంటిస్, జాబ్‌మేళా విజయవంతం

**-మణుగూరు ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్12:

మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల నందు బుధవారం నిర్వహించిన అప్రెంటిస్, జాబ్‌మేళా విజయవంతమైంది. ఈ మేళాకు ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. తొలుత నిర్వహించిన సమావేశంలో మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని, ఐటీఐ పూర్తి చేసిన యువత తప్పనిసరిగా అప్రెంటిస్ పూర్తి చేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఈ మేళాలో 6 కంపెనీలు పాల్గొన్నట్లు 150 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆయన తెలిపారునీ కార్యక్రమంలో ఆయా కంపెనీల హెచ్ఆర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రాలో స్టీల్ ప్లాంట్ కొనుగోళ్లకు ప్రయత్నాలు విడ్డూరం

**-సింగరేణి సంస్థ అప్పులపాలు కాకుండా కాపాడాలి**

**-ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ శంకర్‌నాయక్**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్12:



సింగరేణి సంస్థను అభివృద్ధి చేయని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆంధ్రలోని స్టీల్ ప్లాంట్ కొనుగోలుకు ప్రయత్నాలు చేయడం విడ్డూరంగా ఉందని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ శంకర్‌నాయక్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ స్థానిక బీపీఎల్ ప్రైవేటీకరణ ఎత్తివేయాలని, కమలాపురం పేపర్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనపరుచుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ పూటకో వేశం, ఘడియకో మాట చెబుతూ ప్రజలను మభ్యపెడుతూ కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. సింగరేణి సంస్థను అప్పుల పాలు కాకుండా కాపాడాలని, స్థానికంగా ఉన్న సంస్థలను కాపాడుకోలేని కేసీఆర్ స్టీల్ ప్లాంట్ కొనుగోలు చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. సొంత అమ్మకు అన్నం పెట్టలేని వాడు పిన్నతల్లికి బంగారు గాజులు చేయిస్తానని చెప్పినట్లు ఉందన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ వాగ్దానం ఏమైందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు కాదు అభివృద్ధి చేసి ఉంటే అభివృద్ధి సమ్మేళనాలు చేసుకోవాలన్నారు. ఆత్మీయ సమ్మేళనాలు చేసుకుంటే ఎంత మంది ప్రాణాలు తీస్తారని ఈ సందర్భంగా దుయ్యబట్టారు. ఈ సమావేశంలో మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు గురిజాల గోపి, పులిపాటి పాపారావు, బూర్గుల కిరణ్‌మోహన్, మేకల మనోజ్, మాలోత్ కిషన్‌నాయక్‌లు పాల్గొన్నారు.

## సరికొత్త రికార్డులు సృష్టించాలి

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్12:** మణుగూరు ఏరియా పీకేఓసీలో బొగ్గు ఉత్పత్తి, రవాణలో సరికొత్త రికార్డులు సృష్టించాలని ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన బుధవారం పీకేఓసీ నందు 2022-23 సంవత్సరంలో కోల్ ప్రొడక్షన్, ట్రాన్స్‌పోర్టు రికార్డు సృష్టించినందుకు నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు నిబద్ధతో కూడిన పని సంస్కృతిని అలవర్చుకోవాలన్నారు. 2023-24 ఇదే స్ఫూర్తితో పని చేసి ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. అనంతరం కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు ఆఫీసర్ లక్ష్మీపతిగౌడ్, మైన్ అధికారులు మాలోత్ రాముడు, జె.వీరభద్రుడు, దండమూడి రాంబాబు, దేవసాని శ్రీనివాసరావు, జి.శంకర్, ఎం.నర్సింహారావు, బి.భాగ్య, టీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, సీహెచ్ అశోక్, ఐ.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఇల్లెందు, ప్రభాతవార్త : నియోజకవర్గం టేకులపల్లి మండలంలోని బేతంపూడి, వెంకట్యాతండా గ్రామాల్లో బుధవారం ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. బేతంపూడిలో డీఎంఎఫ్టీ నిధులు రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత రోడ్డును ప్రారంభించారు. వెంకట్యాతండాలో సీడీపీ నిధులతో నిర్మించిన రోడ్డు ను ప్రారంభించారు. అనంతరం రెండు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన నూతన గద్దెల వద్ద బీఆర్ఎస్ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో సర్పంచి ఎదళ్లపల్లి బాబు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్, నాయకులు బానోత్ రామానాయక్, బానోత్ కిషన్‌నాయక్, చీమల సత్యనారాయణ, బర్మావత్ శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# హరిహర క్షేత్రంలో 14న అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు పట్టణం జేకే కాలనీలోని శ్రీహరిహర క్షేత్రంలో ఈనెల 14న అయ్యప్ప స్వామి పుట్టిన రోజును పురస్కరించుకొని విష్యూ దర్శనం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ లోథ్ కృష్ణ, ఆలయ కార్యనిర్వహణాధికారి సూర్య ప్రకాష్‌లు తెలిపారు. శ్రీ హరిహర క్షేత్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏప్రిల్ 14న ఉదయం ఐదున్నర గంటలకు నిజరూప దర్శనం, ఆరు గంటలకు అయ్యప్ప స్వామికి ప్రీతి కరమైన పంచామృత అభిషేకాలు, 10 గంటలకు మహానివేదన అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం, సాయంత్రం ఐదున్నర గంటలకు అర్చనలు, దర్శనం ఉంటుందని తెలిపారు. ఉదయం పది గంటల నుంచి శ్రీ గణేషన్ గురుస్వామి భజన బృందం వారిచే మహాపడిపూజ కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్య అతిథులుగా ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హాజరవుతారని తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు పర్రె స్వర్ణలత, కల్లెపల్లి సంధ్య, ఆర్.చంద్రశేఖర్, డి.నాగరాజు, దుంపటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల బహిరంగ సభను విజయవంతం చేయాలి : రవి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : సీఎల్పి నేత భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర ఈనెల 14న మంచిర్యాలకు చేరుకుంటుందని కాంగ్రెస్ ఇల్లెందు నియోజకవర్గ నాయకుడు డాక్టర్ జి.రవి తెలిపారు. బుధవారం ఇల్లెందులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 14న అంబేడ్క్రర్ జయంతి రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలో నస్పూర్ కలక్టరేట్ ఎదురుగా మైదానంలో నిర్వహించే బహిరంగ సభకు ఇల్లెందు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు తరలి వెళ్లాలని కోరారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం సాగిస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా రాహుల్‌గాంధీకి మద్దతుగా నిర్వహించే ఈ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ఎఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరవుతారని వెల్లడించారు. మార్చి 16న పిప్పిరి గ్రామంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మొదలుపెట్టిన పాదయాత్ర 14న మంచిర్యాలకు చేరుకుంటుందని తెలిపారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాణాల శ్రీనివాసరావు, పశిక తిరుమల్, మాజీ కౌన్సిలర్ దారావత్ కృష్ణ, జిల్లా ఎస్సీ సెల్ వైస్ ఛైర్మన్ బిఎన్ గోపాల్, మహిళా కాంగ్రెస్ కార్యదర్శి కమల, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ఆనంద్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పలువురి చేరిక

ఇల్లెందు, ప్రభాతవార్త : భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామ పంచాయతీలో బుధవారం ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. పంచాయతీలోని వివిధ పార్టీలకు చెందిన సుమారు మూడొందల కుటుంబాల వారు పార్టీలో చేరినట్లు వెల్లడించారు. పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ గులాబి కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా రాధ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడ బాలు, ఉపాధ్యక్షులు చీమల సత్యనారాయణ, నాయకులు బానోత్ రామానాయక్, బానోత్ కిషన్, లక్కినేని శ్యామ్, బర్మావత్ శివకృష్ణ, బానోత్ రవి, బానోత్ నాగేందర్, ఇస్లావత్ బాలు, గుగులోత్ కృష్ణ, భూక్య సైదులు పాల్గొన్నారు.



## రేగాను కలిసిన మాధవరావు

ఇల్లెందు, ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావును నూతనంగా నియమింప బడిన జిల్లా పార్టీ అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మణుగూరు సింగరేణి గెస్ట్‌హౌస్‌లో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. తన నియామకం పట్ల మాధవరావు రేగా కాంతారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, డైరెక్టర్ మోరె భాస్కర్, జిల్లా జాగృతి అధ్యక్షుడు పవన్‌నాయక్ ఉన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రేగా సూచించారని మాధవరావు తెలిపారు.




## అధికారి కుటుంబానికి రూ.22 లక్షల చెక్కు అందజేత

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జీఎం కార్యాలయంలో సివిల్ విభాగంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా పనిచేస్తూ క్యాన్సర్ వ్యాధి కారణంగా చికిత్స పొందుతూ మృతి చెందిన బి.హరిచంద్ కుటుంబానికి బుధవారం జీఎం ఎం.షాలేమురాజు రూ.22 లక్షల చెక్కును ఆయన హరిచంద్ భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి అధికారుల సంఘం ద్వారా వారి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడం జరిగిందని, అందులో భాగాంగా ఉద్యోగి కుటుంబానికి అందజేశామన్నారు. కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాసు, ఏరియా ఇంజనీర్ జి.ప్రభాకర్‌రావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్ బి.వెంకటరామచంద్ర, ఎస్సీ లైజనింగ్ అధికారి కె.శ్రీనివాసరావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ జి.శ్రీహరి, కె.సాయిస్వరూప్‌లు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్విజ్ పోటీల నిర్వహణ

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి సంస్థ నిర్వహిస్తున్న ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం 110వ వారం కార్యక్రమం ఇల్లెందు ఏరియాలో నిర్వహించారు. భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలలో భాగంగా జీఎం కార్యాలయం, వివిధ విభాగాలలో పని చేస్తున్న ఉద్యోగులకు స్వాతంత్ర్య పోరాటంలో అంబేడ్కర్ పాత్ర అనే అంశంపై క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య పాల్గొని అంబేడ్కర్ జీవిత చరిత్రలో వారు సాధించిన గొప్ప విజయాలను కొనియాడారు. అనంతరం క్విజ్ పోటీలలో పాల్గొన్న ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. గెలుపొందిన ఉద్యోగులకు ఏప్రిల్ 14న జేకే కాలనీలో నిర్వహించే జయంతి వేడుకల్లో జీఎం చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్ బి.వెంకటరామచంద్ర, క్వాలిటీ అధికారి యూసుఫ్, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, సీనియర్ పర్సనల్ అధికారి కె.సాయిస్వరూప్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సుధాకర్, ధనలక్ష్మి, జోష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ములకలపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : తెలంగాణ మోడల్ రెసిడెన్షియల్ ఏకలవ్య పాఠశాల 2023-24 విద్యాసంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 23 ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో 6వ తరగతి ప్రవేశానికి, 7, 8, 9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఆన్‌లైన్ ద్వారా ప్రవేశపరీక్షకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఈఎంఆర్ఎస్ ములకలపల్లి ప్రిన్సిపాల్ కుంజా రాజేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ చివరి తేదీ 20 అని, అర్హులైన పేద గిరిజన బాల, బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సీబీఎస్ఈ ద్వారా నాణ్యమైన విద్యను పొందాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

# ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధికి కృషిచేస్తా

## -అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా

దమ్మ పేట రూరల్ ,ఏప్రియల్ 12 ప్రభాతవార్త :

పట్టణంలో పురాతనకాలంనాటి నుండి స్థానిక ప్రజలకు గ్రామదేవతగా ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి ఆలయపున: అబివృద్ధికి అన్నివిదాలుగా కృషిచేస్తానని స్థానిక అశ్వారావుపేట ఎంఎల్ఏ మెచ్చానాగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు బుదవారం ఆయన ముత్యాలమ్మ జాతర తిరునాళ్ళ కార్యక్రమాన్ని ప్రారంబించారు. అనంతరం ఆయన ప్రత్యేకపూజలు చేశారు. ఆలయకమిటీ సభ్యులు ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం మెచ్చా మాట్లాడారు. పూర్వకాలంనుండి ఉన్న గ్రామ దేవతల ఆలయాలను వృద్ది చేసుకోవాలని, బావి తరాలవారికి జాతరలు, పూజలు, గ్రామదేవతల సంస్కృతి ,సాంప్రదాయాల గురించి తెలియజేయాలని కోరారు. మండలంలో పలు చోట్ల ముత్యాలమ్మ ఆలయాలు ఎంతో వైభవంగా, మహిమాన్వితంగా పూజలందుకుంటున్నాయని అన్నారు. ఇట్టి



ఉత్సవాలను వ్యయ ప్రయాసలకోర్చి నిర్వహిస్తున్న కమిటీ వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కమిటీ వారు పట్టణ ప్రముఖులను, ప్రజా ప్రతినిధులను, మీడియా మిత్రులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో చిన్నశెట్టి సత్యనారాయణ, యుగంధర్, చిట్టిబాబు, రమేష్, అప్పారావు, గోపి, పగడాల రాంబాబు, శేఖర్, కోటి, భాస్కర్‌రావు, యార్లగడ్డ బాబు, అబ్దుల్ జిన్నా, మురహరి నాగరాజు, ఆర్యవైశ్య సంఘం మండలకమిటీ అధ్యక్షులు పసుమర్తి రామభద్రరావు, ప్రజా ప్రతినిధులు సర్పంచ్ ఉయ్యాల వెంకటేశ్వరావు, ఉపసర్పంచ్ దారా యుగందర్, యంపిపి సోయం ప్రసాద్, వైస్ యంపిపి దారా మల్లికార్జునరావు, కోపరేటివ్ చైర్మన్ రావు జోగేశ్వరరావు, మాజీ ఆత్మకమిటీ చైర్మన్ కెవి సత్యనారాయణ, అధికారులు యంపిడివో చంద్రశేఖర్, యంపివో పసుపులేటి కృష్ణ, వెటర్నరీ వైద్యులు మన్యం రమేష్‌బాబు, యసై శ్రావణ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

# గంగపుత్రలకు ప్రాధాన్యతను కల్పించాలి

## -కలెక్టర్‌కు విన్నవించిన

## గంగపుత్ర రాష్ట్ర, జిల్లా నాయకులు

భూపాలపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంపటి భువన సుందర్ గంగపుత్రలు మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం చేపల చెరువులలో, చేపల వేటలో సభ్యత్వాలలో గంగపుత్రలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ముఖ్యమంత్రి శాసన సభలో ఇచ్చిన హామీని గురించి కలెక్టర్‌కు వినతని అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున మత్స్యకార సంక్షేమ



పథకాల్లో భాగంగా కొత్తగా ఏర్పాటు చేస్తున్న మత్స్య సహకరా సంఘాలు, మహిళా మత్స్య సహకార సంఘాలు, మార్కెటింగ్ సొసైటీలు, ఇతర సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో తొలుత గంగపుత్రలకే ప్రాధాన్యత కల్పించడం గురించి జిల్లా కలెక్టర్‌కు వినతి ద్వారా విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ గంగపుత్ర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంపటి భువన సుందర్ గంగపుత్ర, ఉపాధ్యక్షుడు చేగ్గం శ్రీనివాస్ గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క నిఘానేత్రం 100మంది పోలీసులతో సమానం

## -రేగొండ ఎస్ఐ ఎన్.శ్రీకాంత్ రెడ్డి

రేగొండ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

ఒక్క నిఘానేత్రం 100మంది పోలీసులతో సమానమని రేగొండ ఎస్ఐ ననుగంటి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం గోరి కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సుదరబోయిన రజిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వివిధ సంఘాల నుండి భాగస్వాములై నిఘా నేత్రాలను గ్రామాలలో, ముఖ్య కూడలిలలో ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ సూచించారు. ఎస్ఐ తనవంతులో భాగంగా రూ.2000లను అందించగా గ్రామస్థులు ముందుకు వచ్చి సుమారు రూ.90వేలను వివిధ సంఘాల ద్వారా అందించారు. ఈకార్యక్రమంలో ఎంపిటీసీ ఎంఏ హమీద్, ఉపసర్పంచ్ నిమ్మల వెంకటేష్, వివిధ కుల సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, స్నేహ యూత్ సభ్యులు, ట్రాక్టర్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నరేందర్‌కు ఘన సన్మానం

చిట్యాల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కట్కూరి నరేందర్‌కు పద్మశాలి వీవర్స్ వేల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. నరేందర్‌కు రాష్ట్ర స్థాయిలో ప్రాధాన్యత కల్పించడం పట్ల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సంఘం అధ్యక్షుడు ఈగ కోటేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు పెద్ద ఎత్తులో హాజరై నరేందర్‌ను శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. నరేందర్ భవిష్యత్‌లో మరెన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్, కోశాధికారి సామల రాజేందర్, నాయకులు సామల రమేష్, నాగుల రమేష్, కందుల రమేష్, చింతకింది దశరథం, కొండబత్తుల రాజేందర్, చిప్ప విశ్వనాథం, చింతకింది సుధాకర్, దొంత శ్రీనివాస్, సామల యాదగిరి, అంకం మహేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




# మండల సంచార ముస్లిమ్ కమిటీ అధ్యక్షుడిగా అబ్దుల్ గౌస్

దమ్మ పేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:




మండల సంచార ముస్లిం కమిటీ అధ్యక్షుడిగా అబ్దుల్‌గౌస్ నియామకం కాబడ్డారు. బుధవారం స్థానిక మసీద్‌లో మండల సంచార ముస్లిం కమిటీ ఎన్నిక ఆ సంఘ జిల్లా అధ్యక్షులు సయ్యద్ రసూల్ అధ్యక్షతన నిర్వహించారు. కాగా పట్టణానికి చెందిన షేక్ అబ్దుల్‌గౌస్‌ను అధ్యక్షునిగా, ఉపాధ్యక్షునిగా మహమ్మద్ మహిమూద్ అలీ, సెక్రటరీగా షేక్ అజీమ్, కోశాధికారిగా అల్లా ఉద్దీన్, ప్రచార కార్యదర్శిగా షేక్ కలామ్‌లను ఎన్నుకోగా కమిటీ సభ్యులుగా షేక్ యూసుబ్, సయ్యద్ ఫిరోజ్, సయ్యద్ ఖాసీం, పఠాన్ ఖాసీం ఖాన్, షేక్ రహమతుల్లాలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రసూల్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ హక్కుల సాధనకోసం జిల్లా వ్యాప్తంగా కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని, రోజు రోజుకు ముస్లింల జీవన స్థితి దిగజారి పోతుందని అన్నారు. ముస్లింల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలకు మేమున్నామని తెలియజేయడానికి సంఘటితంగా హక్కుల కోసం పోరాడాలని కోరారు.

**జిల్లా ఉపాధ్యక్షుడిగా షేక్ దస్తగిరి:** సంచార ముస్లిం జిల్లా ఉపాధ్యక్షుడిగా దమ్మపేటకు చెందిన షేక్ దస్తగిరిని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నార. జిల్లాలోని ముస్లిం మైనార్టీలకు అండగా ఉండాలని, సమస్యల పరిష్కారంలో ముందుండి నడవాలని జిల్లా కమిటీ కోరింది. ఈ కార్యక్రమంలో సయ్యద్ సర్దార్, గఫార్, షేక్ ఘోరె, ఖాసీం, అబ్దుల్‌గౌస్, సర్దార్, అనీఫ్, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవం

## అమ్మవారిని దర్శించుకున్న పలువురు

దమ్మ పేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:



మండల కేంద్రం దమ్మపేటలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవం బుధవారం ప్రారంభమైంది. నేటి నుండి ఈనెల 16వ తేదీ వరకూ జరుగు జాతర ఉత్సవాలను పురష్కరించుకొని కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి ఉదయం కుంకుమ పూజలు, అలంకరణలు నిర్వహించారు. కాగా అమ్మవారిని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పలువురిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రెస్‌క్లబ్ దమ్మపేట అధ్యక్షులు కందుకూరి నాగార్జునను జాతర కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. మండల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిఎస్ఆర్ వర్గీయులు తక్షణమే రాజీనామా చేయాలి: మద్దెల రవి



<u>వైరా, ఏప్రిల్12,ప్రభాతవార్త:</u>

బిఆర్ఎస్ పార్టీ బిఫామ్‌లపై గెలిచి పదవులను పొందిన పిఎస్ఆర్ వర్గీయులు తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని వైరా టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి అన్నారు. వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని పిఎస్ఆర్ వర్గీయులు బొర్రా రాజశేఖర్ అనడం హాస్యాస్పదమని అన్నారు. నైతికత ఉంటే తక్షణమే వారి పదవులకు రాజీనామా చేసి ప్రజా క్షేత్రంలో మరల గెలుపొందాలని అన్నారు. వైరా ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, పిఎస్ఆర్ గ్రూప్ సభ్యులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన వైరా శాసనసభ్యులు వారు కురుకున్న పదవులను కట్టబెట్టారని, అది మరిచిపోయి విజ్ఞత లేకుండా మాట్లాడటం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. రాష్ట్రస్థాయి, మున్సిపాల్ స్థాయి అనేక పదవులు అనుభవిస్తూ వైరా ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, తక్షణమే పదవులకు రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో ఉండి పదవులు సాధించి సత్తా చాటి దమ్ము చూపించాలని అన్నారు. అదే విధంగా వైరా ఎమ్మెల్యేని మతిభ్రమించిందని ధన రాజకీయాలు చేయడం లేదని బలం మా వెంటనే ఉందని అపోహపడటం వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసుకోవడమేనని, వాపును చూసి బలుపు అనుకోవడం వారికి పరిపాటిగా మారిందని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, కౌన్సిలర్‌లు డాక్టర్ కోటయ్య, వనమా విశ్వేశ్వరరావు, తడికమళ్ళ నాగేశ్వరరావు, ఇమ్మడి రామా రావు, పట్టణ మహిళా అధ్య క్షురాలు సక్కుబాయి, దారెల్లి పవిత్రకుమారి, వాణిజ్య విభాగం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణ మూరినత, సీనియర్ నాయకులు పసుపులేటి మోహన్‌రావు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, చింతనిప్పు మురళిధర్‌రావు, ఏదు నూరి శ్రీను, కర్నాటి హనుమంతరావు, మరికంటి శివ, కోఆప్షన్ సభ్యులు షేక్ బీబాసా హెబ్, అప్పం సురేష్, ఫణితి సురేష్, కోటే శ్వరరావు, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయండి

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి పిలుపు



<u>కామేపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:</u>

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మంచిర్యాలలో ఈనెల 14న సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తున్న బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి పిలుపు నిచ్చారు.కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సమా వేశంలో గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంపదని అదానికి అప్పనంగా దోసిపెట్టే విషంపై నిలదీయగా కోర్టులో రద్దు అయిన పాత కేసులను అధికారాన్ని ఉపయోగించి శిక్షపడే విధంగా చేసి అప్పటికప్పుడు పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు పరచడం అమానుషం అన్నారు.రాహుల్‌గాంధీపై ఇలాంటి పరిస్దితుల్లో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిం చాలని, రాహుల్‌గాంధీకి మద్దతు ఉండాలన్న లక్ష్యంతో ఈ భారీ బహిరంగ సభ నిర్వ హిస్తున్నట్లు తెలిపారు.ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే ,ఏఐసీసీ నాయకులు, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క పాల్గొంటు న్నారని తెలిపారు.కామేపల్లి మండలం నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రామ్‌రెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామిరెడ్డి చరణ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్య నారాయణ, ఎంపీటీసీ సభ్యులు రామిరెడ్డి జగన్నాథ్‌రెడ్డి,నల్లమోతు లక్ష్మయ్య,పీఎసీఎస్ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, ఇల్లందు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్తి సాంబశివరావు, మండల కిసాన్ అధ్యక్షులు వరికోళ్ళ సైదులు, సర్పంచ్ కిన్నెర నాగయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు మాలోతు బావుసింగ్, చామంతుల విశ్వనాథం, బత్తుల ఉపేందర్, దేవుళ్ళ నాగేశ్వరరావు, అజ్మీర శివ, ఆలోతు శివ, లావుడ్యా వినోద్, భావుసింగ్, ప్రేమ్, ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చీమలపాడు మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇవ్వాలి

## ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి

<u>కామేపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:</u>



చీమలపాడు ఘటనలోని మృతుల కుటుంబాలకు రూ.కోటి,గాయపడిన వారికి రూ.20లక్షలు పరిహారం చెల్లించాలని బాధిత కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టించి ఇవ్వాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఎంపీటీసీలు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు బుధవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండు వేసవిలో నివాస గృహాల నడుమ భారీ జన సమీకరణ జరిపి బాణాసంచా పేల్చటం అధికార పార్టీ నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తుందన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా అధికార యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

# చీమలపాడు ఘటన బాధితులకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

## సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా

<u>కామేపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:</u>

సింగరేణి మండలం చీమలపాడు గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో బాంబుల కాల్చడంతో గుడిసె అంటూకొని గుడిసె లోపల గ్యాస్ సిలిండర్ పెలి ఇద్దరు మృతి చెందగా 10మందికి పైగా కాళ్లు ఇతర అవయవాలు కోల్పోయిన బాధితులను ఆదుకోవాలని సీపీఐ ఎంఎల్ ప్రరజాపంథా సంయుక్త మండలాల కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి ఎన్వి రాకేష్ ప్రభుత్వాన్ని బుధవారం డిమాండ్ చేశారు. చనిపోయిన మృతులు రూ.కోటి, గాయపడిన వారికి రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.






# చీమలపాడు ఘటన బాధాకరం

## మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది: బానోతు మదన్‌లాల్

<u>వైరా, ఏప్రిల్12,ప్రభాతవార్త:</u>



ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమలపాడు గ్రామంలో జరిగిన సంఘటన బాధాకరం అని, మరణించిన వారికి గాయపడ్డ వారికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ఆదుకుంటుందని వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అన్నారు. కారేపల్లి మండలం చీమలపాడులో జరిగిన సంఘటనను హైదరాబాద్‌లో ఉన్న బానోతు మదన్‌లాల్ తెలుసుకొని వెంటనే హైదరాబాద్ నుండి ఖమ్మంకు బయల్దేరారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గాయపడిన ప్రతి కుటుంబాన్ని మరణించిన వారి కుటుంబాలకు అండగా ఉండి ఆదుకుంటుందని అన్నారు.

# సిసి రోడ్ల పనులు ప్రారంభించిన జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ

<u>వైరా, ఏప్రిల్12,ప్రభాతవార్త:</u>



వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ.10లక్షలతో సిసి రోడ్ల పనులు జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమ్మిక రామా రావు, ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి ఆర్.భారతి, వార్డు సభ్యులు ఈడిగ నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ సుమర్ణలత, కరీం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దొబ్బల కుటుంబాన్ని పరామర్శించిన జట్పిటిసి దంపతులు

<u>తల్లాడ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త</u>



మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి గ్రామ కన్వీనర్ దొబ్బల సత్యనారాయణ మాతృమూర్తి రాధమ్మ ఇటీవల మృతిచెందారు. బుధవారం మిట్టపల్లి గ్రామంలో నిర్వహించిన రాధమ్మ దశదిన కర్మకు తల్లాడ జట్పీటిసి దిరిశాల ప్రమీల, బీఆర్ఎస్ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు దంపతులు హాజరై రాధమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొబ్బల రంగారావు, కొండపల్లి చంద్రశేఖర్, కళ్యాణపు మధు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని పరిరక్షించడమే బీఆర్ఎస్ పార్టీ ప్రథమ ధ్యేయం


**- తెలంగాణలో బీఆర్ఎస్ పరిపాలన దేశానికి దిక్సూచి**
**- ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

*పెనుబల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*





తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని పరిరక్షించడమే బీఆర్ఎస్ పార్టీ ప్రథమ ధ్యేయం అని, తెలంగాణలో బీఆర్ఎస్ పరిపాలన దేశానికి దిక్సూచి అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మండాలపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన పెనుబల్లి మండలంలోని 17 పంచాయితీలకు సంబంధించి ఆత్మీయ సమ్మేళనంలో తుమ్మల ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణను అభివృద్ధి చేయటంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముందున్నారన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి ప్రతి రోజు జరుగుతూనే ఉందని, తాను ఉన్నంత కాలం సత్తుపల్లిని మోడల్‌గా తీర్చిదిద్దుతానని, ఇప్పుడు అదే బాటులో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అభివృద్ధిని కొనసాగిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారని ఆయన కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని పరిరక్షించడమే బీఆర్ఎస్ పార్టీ ప్రథమ ధ్యేయం అని అన్నారు. ఎన్నికల సమయంలో వచ్చిపోయే నాయకులు అనేక వాగ్దానాలు చేస్తారని, వారి మాయ మాటలు నమ్మి, సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచే నాయకులకు చేదోడు వాదోడుగా కార్యకర్తలు, ప్రజలు ఉండాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. అనంతరం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో పెద్దలు చూపించిన బాటలోనే అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, కొంత మంది ఎన్నికల సమయంలో వచ్చి బూటకపు వాగ్దానాలు చేసే నాయకులను, కార్యకర్తలను వారి మాయమాటలకు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డంపింగ్ యార్డు, వైకుంఠధామం, రైతు వేదికలు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణలక్ష్మి, రైతు బంధు తదితర అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలుపరిచే ఏకైక రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ రాష్ట్రమేనని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, పనిచేసే నాయకులను గెలిపించాలని ఆయన కోరారు. ఇంకా ఏమైనా చిన్న చిన్న సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరిస్తానన్నారు. టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ కొందరు నిన్నటి వరకు బీఆర్ఎస్‌లో ఉండి, బీఆర్ఎస్‌ను ముఖ్యమంత్రిని పొగడ్తలతో ముంచెత్తి నేడు విమర్శించడం శోచనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జట్పి చైర్మన్ లింగాల కమల్‌రాజ్, మున్సిపాలిటి చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఎంపిపి లక్కినేని అలేఖ్య, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, కల్లూరు ఎఎంసి చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, స్థానిక సర్పంచ్ తడికమళ్ళ మంగమ్మ, స్థానిక ఎంపిటిసి, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# 15వ బెటాలియన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం

*సత్తుపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:*



సత్తుపల్లిలో శరత్ మ్యాక్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్, ఖమ్మం మరియు బి. గంగారం 15వ బెటాలియన్ వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పటాలపు కమాండర్ సయ్యద్ జమీల్‌పాషా పాల్గొని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో బెటాలియన్ సిబ్బంది మరియు అధికారులు, వారి కుటుంబ సభ్యులు, బేతుపల్లి, గంగారం గ్రామ ప్రజలు పాల్గొని ఉచిత కంటి వైద్య శిబిరంలో శస్త్ర చికిత్సలు చేయుచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమాండెంట్ జమీల్‌పాషా మాట్లాడుతూ మనిషి అన్ని అవయవాలలో కళ్ళ అతి ముఖ్యమైన అవయవమని అన్నారు. కళ్లు లేక పోతే సృష్టిని చూడలేమని కాబట్టి కంటి సమస్యలు ప్రారంభ దశలో ఉన్నప్పుడే పరీక్షలు చేయించుకొని కంటి చూపు మెరుగు పడే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కంటి సమస్యలు ఉన్న ప్రతిఒక్కరు ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కంటి సమస్యలున్న వారికి ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధనపు దళాధిపతి ఎ. అంజయ్య, సహాయ దళాధిపతులు ఉదయ భాస్కర్, ఆర్.నాగేశ్వరరావు, ఎం.శ్రీనివాసరావు మరియు వైద్య నిపుణులు డా. కె. విజయ (ఒక్టోమెట్రిస్ట్), డా.యల్ నితిన్, (ఒక్టోమెట్రిస్ట్), బి. విక్రమ్, (కో ఆర్డినేటర్), కంప్యూటర్ ఆపరేటర్ బి.అనీల్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, పటాలపు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దేశాన్ని అదోగతి పాలు చేస్తున్నాయ్

**మాజి మంత్రి సంభాని**

*పెనుబల్లి రూరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:*



బీజేపీ మతం పేరిట ప్రజలను విడగొడుతుంటే, బీఆర్ఎస్ రాష్ట్ర సంపదను దోచుకుంటుందని మాజి మంత్రి సంభాని, టిపిసిసి ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ అన్నారు. బుధవారం హాత్‌సే హాత్ జోడో యాత్రలో భాగంగా 31వ రోజు మండలంలోని లింగూడెం, పార్థశారథిపురం గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ రాహుల్ గాంధీ సందేశ పత్రాలను అందజేస్తూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన చార్ట్ షీట్‌ను ప్రజలకు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో రైతుల ఉచిత విద్యుత్, దేశ వ్యాప్తంగా ఒకే సారి ఆంక్షలు లేకుండా రుణమాఫీలు చేయడం, ఇందిరమ్మ ఇళ్ళు, ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం, పేద విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్‌మెంట్ ద్వారా ఉన్నత విద్యను అందించిందని, అమ్మ హస్తం ద్వారా రేషన్ షాపులలో 9 రకాల నిత్యవసర సరుకులు, 104 ద్వారా వైద్య సేవలు, జల యజ్ఞం ద్వారా ఎత్తి పోతల పథకాలు, తెలంగాణ రాష్ట్రం ఇచ్చి ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేర్చించిందని ఆయన అన్నారు. ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ, ఆడ బిడ్డలకు రూ.500 లకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లకు రూ.5 లక్షలు సాయం, ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే రూ.5 వేలు పెన్షన్, మొదటి సంవత్సరమే రూ.2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చెలికాని రాజబాబు, మండల ఉపాధ్యక్షులు వడ్లమూడి కృష్ణయ్య, భైరెడ్డి మనోహర్‌రెడ్డి దేవేందర్‌బాబు, కాకాని వెంకటేశ్వర్లు, మేకతొట్టి కాంతయ్య, భోగినేని రమేష్, జిల్లేల నర్సింహస్వామి, బెల్లం కొండ సీతారాములు, బొర్రా బాబు, పోతురాజు నరేంద్ర, రవి, పద్దం శివ తదితరులు పాల్గొన్నాయి.

# నేడు పుల్లయ్య బంజర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*కల్లూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామం శివాలయం ప్రాంగణంలో గురువారం ఉదయం గం. 10.00లకు ఐకెపి పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని, కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని బీఆర్ఎస్ పార్టీ కల్లూరు మండల అధ్యక్షులు పాలెపు రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.

# సత్యాగ్రహ సభను విజయవంతం చేయండి

*కల్లూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*

రాహుల్‌గాంధిపై అనర్హత వేటుపై నిరసనగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో హాథ్ సే హాథ్ జోడో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ పక్ష నేత మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క మల్లు ఆధ్వర్యంలో జై భారత్ సత్యాగ్రహ దీక్ష చేపట్టడం జరుగుతుందని, అనంతరం సాయంత్రం భారీ బహిరంగ సభ నిర్వహిస్తారని కావున నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని దీక్షకు తెలియజేసి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షులు గోను వెంకట కృష్ణ, కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షులు అధ్యక్షుడు బట్టు బాలకృష్ణ, యరమల నర్సిరెడ్డి, వేల్పుల కృష్ణ, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్న మిల్లర్లు

*కల్లూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*



తరుగు పేరుతో మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడుతున్నారని మండల పరిధిలోని రైతులు వాపోతున్నారు. బస్తాల కొరత, లారీలు సకాలంలో రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన నాటి నుంచి ఆఖరి గింజ వరకు ఒకే విధమైన చర్యలు చేపట్టడం, లారీ డ్రైవర్లకు టిక్కిల పేరుతో వసూళ్ళను అరికట్టడం, సెంటర్లో ఒక బస్తాకి 41 కేజీకి 200 నుండి 400 గ్రాముల కాటా వేస్తున్నారని తెలిపారు. కొన్ని సందర్భాలలో లారీల వెయిటింగ్ ఛార్జీలను కూడా తామే భరించాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. సెంటర్లో వేసిన కాటనే ఫైనల్‌గా నిర్ణయించాలని, మిల్లు దగ్గరికి వెళ్ళినప్పుడు తరుగు పేరుతో కోతలు విధించకూడదని, మోకు కట్టే విధానంను లారీ వారే భరించాలని, సెంటర్లో టార్పాలిన్ పట్టాలను రైతులకు అందరికి ఇచ్చే విధంగా సహకరించాలని, కౌలు రైతులకు ఓటిపి విధానం వలన ఇబ్బందులు కలుగుతున్నాయని, ఎకరానికి 100 బస్తాలను తీసుకునే విధంగా సాఫ్ట్‌వేర్ ఉండాలని, వీలైనంత త్వరగా రైతుల ఖాతాలలో డబ్బు జమ చేయాలని రైతులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి పై సమస్యలను పరిష్కరించాలని మండల రైతులు కోరుతున్నారు.

# మంచిర్యాలలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

*తల్లాడ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*



మంచిర్యాలలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జరిగే సభను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ దేశాన్ని సుస్థిరంగా పరిపాలించిన కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా చేయటం కోసం బిజెపి ప్రభుత్వం దిక్కుమాలిన చర్యలకు పాల్పడుతుందని, ప్రధాని పదవిని సైతం తిరస్కరించిన రాహుల్‌గాంధీపై ఇటీవల వ్యవహరిస్తున్న తీరుతో సిగ్గుపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. గత కొన్ని రోజుల నుండి బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షాలపై చేస్తున్న దాడులకు నిరసిస్తూ చేస్తున్న కార్యక్రమంలో ఏసిసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, రాష్ట్ర ఇంఛార్జి మాణిక్‌రావు ఠాక్రే, నదీమ్ జావీద్, బోసురాజు, పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్రానికి చెందిన ప్రముఖులు పాల్గొంటారని ఈ సభకు మండలం నుండి కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దగ్గుల రఘుపతిరెడ్డి, కటికి కిరణ్‌కుమార్, ఎర్రి కృష్ణారావు, పట్టణ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి, భూక్యా అంజయ్య, షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల బహిరంగసభను విజయవంతం చేయండి



*నేలకొండపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:*
ఈ నెల 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సిఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క పాదయాత్రలో భాగంగా మంచిర్యాల నందు కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న భారీ బహిర ంగసభను విజయవంతం చేయాలని కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు పిలుపునిచ్చారు. బుధవార ం నేలకొండపలి ్ల లోని మండల కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నందు స్థానిక విలేకరులతో బచ్చలకూరి నాగరాజు మాట్లాడుతూ ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ పై బిజేపి ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరించి అక్రమ కేసులు బనాయించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసారని ఆయన విమర్శించారు. ఇటువంటి పరిస్థితులలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి, రాహుల్‌గాంధికి కాంగ్రేస్ పార్టీ మద్దతుగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ఈ బహిరంగసభ ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ బహిరంగసభకు వేలాదిగా కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రేస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తరలి వెళ్ళి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, కాంగ్రేస్ పార్టీ సభ్యత్వాల ఇంఛార్జ్ రేగూరి హనుమంతరావు, మండల కాంగ్రేస్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్, పగిడిమర్రి అజయ్, బోయిన వేణు, సూరేపల్లి రవి, యువజన కాంగ్రేస్ నాయకులు యడవల్లి నాగరాజు, యాతాకుల శ్రీనాథ్, ధనవత్ సంతోష్, భూక్య బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిభిరంను సద్వినియోగం చేసుకోండి

## నేలకొండపల్లి ఎస్సై జి.స్రవంతి వెల్లడి

*నేలకొండపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:*
ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉండేందుకే ఉచిత వైద్య శిభిరాలు నిర్వహిస్తున్నారని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎస్సై జి.స్రవంతి వెల్లడించారు. బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్ ఆధ్వర్యంలో బుధవారం బోదులబండ గ్రామం నందు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరంను ఎస్సై స్రవంతి ప్రారంభించి మాట్లాడారు. అలాగే, బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్ మాట్లాడుతూ సామాజిక సేవా వారోత్సవాలలో భాగంగా బిజేవైఎం జాతీయ, రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు ఉచిత వైద్య శిభిరంను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ వైద్య శిభిరంలో రోగులకు బిపి, షుగర్, బిఎంఐ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ వైద్య శిభిరంలో శ్రీరక్ష సూపర్ స్పెషాల్టీ వైద్యులు డాక్టర్ జివి, డాక్టర్ సాయికృష్ణ, వైద్య సిబ్బంది రోగులకు వైద్య పరీక్షలు చేసి సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేవైఎం అధ్యక్షుడు మర్రి శివ, బిజేపి మైనార్టీ మోర్చా మండల కమిటీ అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, బిజేపి, బిజేవైఎం నాయకులు చల్లా మల్లేష్, కాసాని ఉదయ్, మల్లెల శ్రీనివాసచారీ, బాలు, శ్రీకాంత్, నవీన్, మహేష్, వీరబాబు, గ్రామ పెద్దలు బుర్ర వీరయ్య, గుండు శ్రీను, తాటికొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఇష్టారాజ్యంగా గ్యాస్ పైప్ లైన్లు పట్టించుకోని ఆర్ఎంబి అధికారులు

### గ్రామాలను ఆగమాగం చేస్తున్న మెగా కంపెనీ గ్యాస్ చోద్యం చూస్తున్న మండల అధికారులు

*ముదిగొండ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :*
మేఘ కంపెనీ వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్యాస్ లైన్ పైపులను గుత్తేదారులు నిబంధనలకు విరుద్ధంగా పనులను చేపడుత ున్నారని ముదిగొండ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలం లోని వల్లబి బాణాపురం కమలాపురం గ్రామాలలో గ్యాస్ పైపులు భూమిలో వేసేటప్పుడు ఆర్ఎంబి రోడ్డు నుండి 30 అడుగుల దూరంలో వేయాల్సి ఉండగా పైన తెలిపిన గ్రామాలలో గ్యాస్ పైపులు వేసేవారు వారికి సులువైన పద్ధతిలో పనిబారం తప్పే విధంగా ఉండాలని, వారికి అడ్డు చేప్పేవారు లేరని నార్ఎంబి రోడ్డుని ఒక అడుగు మందం ధ్వంసం చేసి పైప్ లైన్లు వేస్తున్నారు. ఆర్టి వనిషయాన్ని గ్రామస్తులు ఆర్అండ్‌బి అధికారులు అటువైపు కన్నెతైన చూడకపోవడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇష్టరాజ్యంగా గ్యాస్ పైపులు వేయటం వలన రేపటి రోజున వచ్చే అనర్దాలకు ఎవ్వరు బాధ్యత వహిస్తారని గ్రామస్తులు ఆర్ఎంబి అధికారులను, మండల అదికారులను ప్రశ్నిస్తున్నారు. ఎన్నిసార్లు అదికారులకు చెప్పిన పట్టించుకోకపోవడం వలన అధికారులకు గుత్తేదారులకు మధ్య ఏమన్నా ఒప్పందం ఉందా..? అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఆర్ఎంబి రోడ్డుకు ఒక అడుగు దూరం కూడా పాటించకుండా గ్యాస్ లైన్లు వేచిన చోట మరల నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు స్పందించి ఇప్పటికైనా ప్రభుత్వం నుంచి ఎటువంటి నియమ నిబంధనలు ఉన్నాయో...? ఆ నియమ నిబందనలను పాటించే విధంగా గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు.



# దేగల సైదయ్య వర్ధంతి సభను విజయవంతం చేయండి

*నేలకొండపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:*
ఈ నెల 14వ తేదీన సిపిఎం నాయకుడు అమరజీవి దేగల సైదయ్య 27వ వర్ధంతి సభను నిర్వహించనున్నట్లు సిపిఎ ం కొర్లగూడెం జోన్ కన్వీనర్ పగిడికత్తుల నాగేశ్వరరావు బుధవారం నేలకొండపలి ్లలో విలేకరులకు తెలిపారు. ఈ వర్ ్ధంతి సభను విజయవంతం చేయాలని ఆయన చెప్పారు. ఈవర్ధంతి సభకు సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పాలేరు డివిజన్ ఇంఛార్జ్ బండి రమేష్, జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కేవి రెడ్డి, మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, రచ్చ నర్సి ంహారావు, ఏటుకూరి రామారావు, బెల్లం లక్ష్మీ, దుగ్గి వెంకటేశ్వర్లు, కట్టెకోల వెంకన్న తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు. ఈ వర్ధంతి సభకు అధిక సంఖ్యలో సిపిఎం శ్రేణులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.




# సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

*నేలకొండపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:*



నేలకొండపలి ్ల నందు మూతబడిన ఆర్‌టిసి బస్టాండ్‌ను తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పిఎస్సార్ సెంటర్ నందు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య మాట్లాడుతూ నేలకొండపల్లి నందు ఆర్‌టిసి బస్టాండ్ లేక పోవడంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. ఉన్న ఆర్‌టిసి బస్టాండ్‌ను ఆర్‌టిసి అధికారులు మూతబడేసారని ఆయన చెప్పారు. దీంతో ప్రయాణికులు ఆర్‌టిసి బస్‌ల కోసం రోడ్ల ప్రక్కనే మండుటెడల్లో నిల్చొని ఎదురు చూడాల్సి వస్తోందని ఆయన చెప్పారు. ఇప్పటికైనా ఆర్‌టిసి అధికారులు మేల్కొని ఆర్‌టిసి బస్టాండ్‌ను తిరిగి ప్రారంభించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు పగిడికత్తుల రామదాసు, చిర్ర బిక్షం, ఎస్‌కే.షకీల, పగిడికత్తుల నాగేశ్వరరావు తదితరలు పాల్గొన్నారు.

# క్రైస్తవ మహిళలకు చీరలు పంపిణీ


*నేలకొండపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:*
ఈస్టర్ పస్కా, పులియని రొట్టెల పండుగ వేడుకలను పురస్కరించుకుని బుధవారం పైనంపలి ్ల గ్రామం నందు నిరుపేద క్రైస్తవ మహిళలకు



చీరలను నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, డిసిఎంఎస్ డైరక్టర్, పైనంపలి ్ల పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమితి సభ్యుడు మారగాని పద్మారావు, ఏఎంసి డైరక్టర్ బచ్చలకూరి శ్రీనివాసరావు, కుక్కల బాలు, కుక్కల మహేందర్, సోషల్ మీడియా బాధ్యుడు మాదాసు ఆదాం, క్రైస్తవు సోదర, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# అంతా రామమయం పాట చిత్రీకరణ

*నేలకొండపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:*
భక్తరామదాసు సినిమా చిత్రంలోని 'అంతా రామమయం, జగమంతా రామమయం' అనే పాటను బుధవారం నేలకొండపలి ్ల లోని



శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం నందు చిత్రీకరించారు. మొగిలి కళా సేవా సమితి ఆధ్వర్యంలో ఈ చిత్రీకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరెగూడెం గ్రామంకు చెందిన తునికిపాటి లక్ష్మణాచారీ, మంద సుజాత, తిగుల ఈశ్వరమ్మ నటించారు. మూవి డైరక్టర్‌గా మొగిలి నాగేశ్వరరావు, ఎడిటర్‌గా సిరికొండ నవీన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆరెగూడెం గ్రామంకు చెందిన వడ్డే జగన్, వెంకటనారాయణ, వీరమ్మ, గుమ్మ సీతమ్మ, పెద్దపాక విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం సమ్మర్ క్రీడా కోచింగ్ కార్యక్రమాలు నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**





**కొత్తగూడెం, ఏప్రిల్ 12 – ప్రభాతవార్త:**

విద్యార్థుల కోసం సమ్మర్ క్రీడా కోచింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. బుధవారం ఐడీవోసీ మినీ కార్యాలయంలో పట్టణ ప్రగతి కార్యక్రమాలపై మున్సిపల్ చైర్మన్లు, పట్టణ ప్రగతి ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డీఈలు, ఏఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఈనలె 20 నుంచి సమ్మర్ క్యాంపులు నిర్వహించాలని, ఉదయం 6 నుంచి 8 గంటల వరకు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు ఈ క్యాంపులు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆటల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు ప్రావీణ్యం ఉన్న కోచ్‌లను ఎంపిక చేయాలని చెప్పారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదానంలో టెన్నిస్, షటిల్ అథ్లెటిక్ ట్రాక్ ఏర్పాటు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి మే నెలాఖరు నాటికి పూర్తి చేయాలని అన్నారు. కొత్తగూడెం పట్టణం రామవరంలో డంపింగ్ యార్డులోని వ్యర్థాలు బయో రెమిడేషన్ చేసేందుకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని చెప్పారు. విద్యుత్ సౌకర్యం లేకపోవడం వల్ల వ్యర్థాలు నిర్వహణ ప్రక్రియలో జాప్యం జరుగుతోందని అన్నారు. బస్తీ దవాఖానాలు నిర్వహన గురించి డీఎంహెచ్‌వోను అడిగి తెలుసుకున్నారు. బస్తీ దవాఖానాల్లో సిబ్బంది సమయ పాలన పాటించేలా చూడాలని, మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్లు కాపు సీతాలక్ష్మి, దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, పట్టణ ప్రగతి ప్రత్యేక అధికారి అర్జున్, ప్రజారోగ్య శాఖ ఈఈ రంజిత్, మున్సిపల్ కమిషనర్లు రఘు, అంకుషావలి, శ్రీకాంత్, ఉమామహేశ్వరరావు, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.



## పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని సస్పెండ్‌ను నిరసిస్తూ రాజీనామాలు

**గుండాల, ఏప్రిల్ 12 ప్రభావార్త :**

ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బిఆర్‌యస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ మండలంలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, మండల నాయకులు బుధవారం ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని సస్పెండ్ చేయడం సరైంది కాదని తన వెంటే మేమంటూ బిఆర్‌యస్ పార్టీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి యస్‌కె ఖదీర్, మాజీ ఎంపిపి చాట్ల పద్మ, ముత్తా పురం సర్పంచ్, ఉప సర్పంచ్, పూనెం సమ్మయ్య, మోకాళ్ళ శంకర్, రోళ్ళగడ్డ సర్పంచ్, ఉప సర్పంచ్ అజ్మీరా మోహన్, మాలోత్ రాజు, కాచనపల్లి సర్పంచ్ పోలెబోయిన సౌజన్య, లింగగూడెం ఉప సర్పంచ్ కుంజ యశోద, దామరతోగు ఉప సర్పంచ్ కొమరం రమేశ్, మండల మాజీ యూత్ అధ్యక్షులు దార అశోక్, మాజీ రైతు సమన్వయసమితి అధ్యక్షులు పెండెకట్ల బాటయ్య, పూకె బుచ్చయ్య, మోకాళ్ళ బుచ్చయ్య, కుంజ లక్ష్మయ్య, చంటి, పూనెం కృష్ణ, పూనెం చంద్రయ్య, జబ్బ లక్ష్మయ్యలు మూకుమ్మడిగ బిఆర్‌యస్ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు.



## ఖమ్మం రాజకీయాల్లోనూ సంచలనాలు నమోదు కాబోతున్నాయ్...!

**ఖమ్మం, ప్రభాతవార్త :**

జిల్లాలో పదికి పది సీట్లను పొంగులేటి టీమ్ గెలిచి ప్రభంజనం సృష్టించబోతుందని పొంగులేటి వర్గీయులు మువ్వా విజయబాబు, మద్దినేని బేబి స్వర్ణకుమారి, డాక్టర్ కోటా రాంబాబు, మలీదు జగన్ పేర్కొన్నారు. పొంగులేటి క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మా జెండా అజెండా బీఆర్ఎస్ అభ్యర్థులని ఓడించి మా నాయకుడు అన్నట్లు ఒక్కరంటే ఒక్కరిని కూడా అసెంబ్లీ గేటును తాకనివ్వకపోవడమేనన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు శీనన్న స్కూటర్ మీద తిరిగే వారని అంటున్నారని... ఆ విషం శీనన్నే కొన్ని వందలసార్లుచెప్పారన్నారు. ఆయన స్కూటర్ మీద తిరిగే స్థాయి నుండి ఈ స్థాయికి ఎలా ఎదిగారో ఉమ్మడి ప్రజలందరికి తెలుసని అన్నారు. జర్నలిస్ట్ సోదరులకు సాయంచేయడానికి శీనన్న సిద్ధంగానే ఉన్నారని... మీ వంతుగా ఎన్ని ఎకరాలు ఇస్తారని ప్రశ్నించారు.. మీ వంతు సాయం ప్రకటించండి... తక్షణమే శీనన్న స్పందిస్తాడని తెలిపారు. నాడు సీఎం కేసిఆర్‌ని పొగిడి ఇప్పుడు తిడుతున్నారని పొంగులేటిని, విమర్శిస్తున్నారని 2018లో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలప్పుడు ఎంపి నామాను సీఎం కేసిఆర్ ఇంటిపేరుతో దూషించి కొన్ని నెలలకే వచ్చిన ఎంపీ ఎన్నికల్లో పార్టీలో చేర్చుకుని సీటు ఇచ్చిన విషయం మర్చిపోయారా అని ఎద్దేవా చేశారు. రైతుల రుణమాఫీ ఊసేలేదని ఆరోపించారు. పేదల ఇళ్ల స్థలాల రెగ్యూలరైజేషన్ చేసే క్రమంలో ఎస్ఆర్ఎస్ పేరుతో దోపిడి చేసుకుంటున్నారని విమర్శించారు. ఎంపీగా పొంగులేటి ఉన్నప్పుడు 100 శాతం నిధులు ఖర్చు పెట్టి ప్రశంస పత్రం అందుకున్న మాట వాస్తవం కాదా అని గుర్తుచేశారు. జూపల్లి కృష్ణారావు ఆత్మీయ సమ్మేళనానికి రావడంతో పార్టీ వ్యతిరేకులు ఇంకెంతమందిని ఐక్యం చేస్తారో అనే భయంతో పార్టీ నుండి సస్పెండ్ చేశారని విమర్శించారు. తమ్ముడ్ని సర్పంచ్ గెలిపించుకోలేని లింగాల కమల్ రాజు నీకు అస్సలు మాట్లాడే అర్హతే లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో తేల్చుకుందాం అప్పటి వరకు ఆగండన్నారు. ఆగలేకపోతే ఏదైనా ఓ ఛానల్లో పోల్ పెట్టండి అని ఆ ఓటింగ్ లో ఒక్క శాతం పోల్ శీనన్న కు తక్కువ వచ్చి నా రాబోయే ఎన్నికల్లో పోటీ నుండి తప్పుకుంటామని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్ దొడ్డా నగేష్, మందడపు తిరుమలరావు, దుంపల రవికుమార్, మియాభాయ్, కొప్పెర ఉపేందర్, ధరావత్, రామ్మూర్తి నాయక్, తదితరులు ఉన్నారు.



## మనోహరంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చురల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## రాష్ట్ర గవర్నర్ తమిళసైను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే వీరయ్య

**భద్రాచలం, ప్రభాతవార్త :**



భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు పొదెం వీరయ్య హైదరాబాద్‌లోని రాజభవన్, గవర్నర్ అధికారిక నివాసంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్‌ని మర్యాదపూర్వకంగా కలిసి భద్రాచల పట్టణాన్ని మూడు గ్రామ పంచాయతీలుగా విభజిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో చేసిన తీర్మానాన్ని చట్టం చేయవద్దని, పంచాయతీరాజ్ యాక్ట్ ఎమెండ్మెంట్ బిల్లును నిలిపివేయాలని శాసనసభ్యులు వీరయ్య గవర్నర్‌కి గతంలో ఇచ్చిన వినతిపత్రానికి రాష్ట్ర గవర్నర్ సానుకూలంగా స్పందిస్తూ భద్రాచల పట్టణాన్ని మూడు గ్రామపంచాయతీలుగా విభజించకుండా ఆ యొక్క తీర్మాణ ప్రతులను గవర్నర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపించటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా శ్రీరామనవమి, పట్టాభిషేక కార్యక్రమునకు విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత

**-మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి రూ.1కోటి నిధులు**

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్12ః**



విద్య, వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని పెద్ద ఎత్తున నిధులు ఖర్చు పెడుతుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు వైద్య అధికారులతో కలిసి మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రిలో మౌళిక వసతుల కల్పన కోసం రూ. 1 కోటి నిధులు కేటాయించినట్లు తెలిపారు. నిరుపేదలకు మెరుగైన వైద్య అందించేందుకు సర్కారు ధవాఖాలను కార్పోరేట్ ఆసుపత్రులుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, అక్కిరెడ్డి సంజీవరెడ్డి, సృజన్, యూసఫ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.